కర్నూలు | నంద్యాల
ప్రభాత వార్త
12 నవంబర్ 2025 బుధవారం పేజీలు 4


# విద్యారంగానికి ఆజాద్ చేసిన సేవలు ఎనలేనివి.. మంత్రి టీజీ భరత్

కర్నూల్ హాస్పిటల్ నవంబర్ 11 ప్రభాతవార్త :

విద్యారంగానికి మోలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు ఎనలేనివని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 14వ వార్డు బుధవారపేటలోని చెట్టుకింద బడి వద్ద భారతరత్న మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడాలని విద్యార్థులను ఆయన కోరగా.. ఓ విద్యార్థిని ఆజాద్ గురించి మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన అభినందించి నగదు బహుమతి ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గొప్ప వ్యక్తుల




జీవిత చరిత్రను విద్యార్థులు తెలుసుకోవాలని ఆయన చెప్పారు. విద్యా వ్యవస్థలో వినూత్న సంస్కరణలు తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి అబుల్ కలాం ఆజాద్ అన్నారు. విద్యారంగానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివన్నారు. విద్యార్థులు తమకిష్టమైన రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జకియా అక్సారి, విజయ కుమారి, బొందిలి కార్పొరేషన్ ఛైర్మన్ విక్రమ్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ జేమ్స్, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ ముంతాజ్, నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, సీనియర్ నాయకులు అబ్బాస్, రామాంజనేయులు, పోతురాజు రవికుమార్, తదితర నాయకులు, బూత్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

## జిల్లాలో ముఖ్యమంత్రి వర్చువల్ శంకుస్థాపనలు..

: రూ. 2750 కోట్ల పెట్టుబడితో కర్నూలు జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు..
: రూ. 30.62 కోట్లతో మూడు ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాప న ..
: ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్, పర్యాటక రంగ అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభం

కర్నూలు, నవంబర్ 11, ప్రభాతవార్త :



జిల్లాలో పలు పరిశ్రమలు మరియు ఎంఎస్ఎంఈ పార్కుల శంకుస్థాపనలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా నిర్వహించారు. ప్రకాశం జిల్లా కనిగిరి నుండి రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 50 ఎంఎస్ఎంఈ పార్కుల ప్రారంభోత్స వాలు, శంకుస్థాపనలు ప్రధానమంత్రివర్యులు వర్చువల్‌గా చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా, కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలంలోని బ్రాహ్మణపల్లి, గుట్టపాడు గ్రామాల్లో రూ. 2750 కోట్ల పెట్టుబడితో 206 ఎకరాల్లో రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, ఆర్‌పిఎస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, సిగాచి ఇండస్ట్రీస్ లిమిటెడ్ పరిశ్రమలకు శంకుస్థాపనలు చేశారు. ఈ పరిశ్రమల ద్వారా సుమారు 2835 మందికి ఉపాధి అవకాశాలు లభించను న్నాయి. అలాగే పెద్ద కడుబూరు మండలం హెచ్ మురవణి, దేవనకొండ మండలం కప్పట్రాళ్ల, ఓర్వకల్లు మండలం బ్రాహ్మణపల్లి ప్రాంతాల్లో 76.24 ఎకరాల్లో రూ. 30.62 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న ఎంఎస్ఎంఈ పార్కులకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు. ఇవి కాకుండా, కర్నూలు విమానాశ్రయంలో రూ. 100 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ (ఎఫ్‌టిఓ) ప్రాజెక్టుకు కూడా శంకుస్థాపన జరిగింది. ఈ ప్రాజెక్టు ద్వారా విమాన యాన రంగంలో నైపుణ్య అభివృద్ధికి పెద్దఎత్తున అవకాశాలు లభించనున్నాయి. అదేవిధంగా, పర్యాటకా భివృద్ధి భాగంగా మంత్రాలయంలో భక్తుల సౌకర్యార్థం రూ. 97 కోట్ల పెట్టు బడితో శ్రీ వెంకటేశ్వర లాడ్జ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 1.2 ఎకరాల విస్తీర్ణంలో హోటల్, రెస్టారెంట్ నిర్మాణ ప్రాజెక్టుకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

# శంకర్..దాదా..!

- గోల్డ్ స్కీం పేరుతో.. 500 సభ్యులకు కుచ్చుటోపీ..!
- నాడు గుమాస్తా.. నేడు బంగారు బుల్లోడు
- ప్రజల సొమ్ముతో శంకర్ దాదా విలాసవంతమైన భవనం,
- జీవితం ప్రజల సొమ్ముతో బ్యాంకాక్ గోవాల్లో జల్సాలు
- లబో..దిబో..మంటున్న బాధితులు
- తూనికల, కొలతల శాఖా అధికారుల పర్యవేక్షణ లేకపోవడం శంకర్ దాదాకు కలిసొచ్చిందా..

కర్నూలు ప్రభాతవార్త ప్రతినిధి :





బంగారం.. దీని పేరు వినగానే మహిళలకు.. ఎక్కడ లేని ఉత్సాహం వస్తుంటుంది. బంగారం అంటే ఎంతో ఆసక్తి చూపుతారు. ధరలు ఎంత పెరిగినా దేశంలో కొనుగోళ్లు మాత్రం జరుగుతూనే ఉంటాయి. అయితే పండగ సీజన్, పెళ్లిళ్ల సీజన్‌లలో మాత్రం వేరే చెప్పాల్సిన అవసరం లేదు. పేద, మధ్య తరగతి మహిళల ఆశలను సొమ్ము చేసుకున్నాడు శంకర్ దాదా. శంకర్ దాదా అంటే సినిమాలో చిరంజీవి తల్లిదండ్రులను ఎంబీబీఎస్ డాక్టర్ అని చెప్పి మోసం చేసినట్లు కాదు. ఈ శంకర్ దాదా గోల్డ్ స్కీం పేరుతో దాదాపు 500 మంది సామాన్యులను మోసం చేసిన కేటుగాడు..!

ఇటీవల కాలంలో రకరకాల మోసాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రజల అత్యాశే పెట్టుబడిగా కొందరు మోసాలు చేస్తున్నారు. అమాయకులను బుట్టలో వేసుకొని అందినకాడికి దోచుకుంటున్నారు. బంగారం పేరుతో 500 మంది బాధితులు మోసపోయారు. నెలకు రెండు వేల ఐదు వందలు కట్టండి, ఇరవై నెలల తర్వాత అందుకు తగ్గ బంగారం పొందండి అంటూ పెట్టిన స్కీమ్.. చివరికి వందల మందిని రోడ్డున పడేసింది. తాజాగా.. గోల్డ్ స్కీమ్స్, బంగారంపై పెట్టుబడులు పెట్టి భారీగా లబ్ధి పొందొచ్చునని గాలమేసిన కేటుగాడు కోట్లు కొట్టేశాడు. ఒకటి కాదు.. రెండు కాదు దాదాపు గా రూ.4 కోట్లకు పైగా కొట్టేశాడు. 500 మంది నుంచి అందినంత దండుకొని మోసానికి పాల్పడ్డాడు. తమ కష్టార్జిత డబ్బులు పోయాయని, బంగారం కలలన్నీ చిద్రమయ్యాయని బాధితులు వాపోతున్నారు. ఈ శంకర్ దాదాపై ఫిర్యాదు చేసేందుకు భాదితులు సిద్ధమైనట్లు తెలిసింది. సోమవారం జరిగిన ప్రజా గ్రీవెన్స్ లో శంకర్ దాదా పై ఒక మహిళ బాధితురాలు ఎస్పీ కి పిర్యాదు చేసింది.

కర్నూలు జిల్లాలో భారీ ఆర్థిక మోసం వెలుగులోకి వచ్చింది. తక్కువ కాలంలో పెట్టుబడిని రెట్టింపు చేస్తామంటూ గోల్డ్ స్కీం పేరుతో ఆశ చూపి, వందల మంది నుంచి సుమారు కోట్ల రూపాయలు వసూలు చేసి ఓ శంకర్ దాదా (ఆర్ఎంపి కాదు.. బంగారు వ్యాపారి) స్కీం ఎత్తేసి అందరికీ కుచ్చుటోపీ పెట్టిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గోల్డ్ స్కీం పేరుతో కార్యకలాపాలు సాగించిన ఈ శంకర్ దాదా మోసపూరిత మాటలు నమ్మి వేలమంది తమ కష్టార్జితాన్ని కోల్పోయారు. మరి అధికారులకు తెలిసినా ఈ శంకర్ దాదా మోసాలపై చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరుపై..

• వివరాలు 2లో

## తహశీల్దార్ కార్యాలయంలో ఏసిబి దాడులు

- పట్టుబడ్డ రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ సునీల్‌రాజు...
- చుక్కల భూమిని పట్టా భూమిగా మార్చేందుకు రూ.35వేల రుపాయల లంచం డిమాండ్..
- రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రీసర్వే డిటి..

డోన్/వెల్దుర్తి, నవంబర్11, ప్రభాతవార్త

నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గ కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఏసిబి అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ సునీల్‌రాజు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారని ఏసిబి డిఎస్పీ సోమన్న తెలిపారు. ఈ సందర్భంగా ఏసిబి డిఎస్పీ సోమన్న మాట్లాడుతూ వెల్దుర్తి మండలం గుంటుపల్లి గ్రామానికి చెందిన రైతు దామ వేణుగోపాల్‌కు డోన్ మండలం జగదుర్తి గ్రామంలో తనకున్న సర్వేనెంబర్లు 20-1, 20-బి2,, 27-బి2 నెంబర్లకు చెందిన (డాటెడ్‌ల్యాండ్)చుక్కల భూమిని పట్టా భూమిగా మార్చడానికి రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ సునీల్‌రాజు రూ.35వేల రుపాయల లంచం డిమాండ్ చేశాడని ఫిర్యాదు చేశాడు. అయితే ఆరైతు ఏసిబి అధికారులకు ముందస్తుగా సమాచారం ఇచ్చాడన్నారు. దీంతో తాము తమ సిబ్బందితో కలిసి డోన్ తహశీల్దార్ కార్యాలయంపై దాడులు చేశామని ఆ సమయంలో డిటి సునీల్‌రాజు రూ.35వేల రుపాయల లంచం స్వీకరిస్తూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడన్నారు. లంచం డబ్బులు సాక్ష్యాలతో స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణను కొనసాగిస్తున్నామని ఏసిబి అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో ఏసిబి డిఎస్పీ సోమన్న, సిఐ క్రిష్ణయ్య, శ్రీనివాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గవర్నర్ అబ్దుల్ నజీర్ కర్నూలు పర్యటన

: రాయలసీమ యూనివర్సిటీలో స్నాతకోత్సవ కార్యక్రమం

కర్నూలు, నవంబర్ 11, ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ నవంబర్ 12న కర్నూలు జిల్లా పర్యటన చేయనున్నారు. ఆయన పాల్గొనబోయే కార్యక్రమాల వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం ఉదయం 10 గంటలకు ప్రత్యేక విమానంలో ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి విమానాశ్రయం చేరుకుంటారు. కర్నూలు లోని రాయలసీమ విశ్వవిద్యాలయానికి చేరుకుని అక్కడి కాన్వకేషన్ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మాంటిసోరీ ఇండస్ స్కూల్ చేరుకుని అక్కడి కార్య క్రమంలో పాల్గొంటారు. తర్వాత ఏ క్యాంపు లోని మాంటిసోరి స్కూలుకు చేరుకుని అక్కడ గోల్డెన్ జూబిలీ సెలెబ్రేషన్‌లో పాల్గొంటారు. అనంతరం సుమారు 4.30 గంటలకు ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ నుంచి విజయవాడ బయలుదేరి వెళ్తారు.

## పరిశ్రమల ఏర్పాటుతో.. ఉపాధి కల్పన

: కర్నూలు విమానాశ్రయంలో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు..
: పరిశ్రమల విస్తరణతో రాష్ట్రం పైలట్ శిక్షణలో కేంద్రంగా అవతరించనుంది




కర్నూలు, నవంబర్ 11, ప్రభాతవార్త :

పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక కృషి చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి మరియు మత్స్యశాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా 50 ఎంఎస్ఎంఈ పార్కులకు కనిగిరి నుంచి ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కర్నూలు విమానాశ్రయంలో ఏర్పాటు చేస్తున్న ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్‌కు కూడా శంకుస్థాపన చేశారు. కర్నూలు ఎయిర్‌పోర్ట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్ ఆదిత్య, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధికి అనుకూలమైన వాతావరణం సృష్టించిందని, పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారని చెప్పారు. కర్నూలు విమానాశ్రయంలో మెల్ స్టార్ ఏవియేషన్స్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ఏర్పాటవుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో స్థాపించబడుతున్న ఈ సంస్థలో దీజీసీఏ ఆమోదిత కోర్సులు కమర్షియల్ పైలట్ లైసెన్స్, ప్రైవేట్ పైలట్ లైసెన్స్, మల్టీ ఇంజిన్ రేటింగ్, ఇన్స్రుమెంట్ రేటింగ్ వంటి శిక్షణలు అందించనున్నట్లు వివరించారు. మొదటి దశలో రెండు ఎకరాల విస్తీర్ణంలో రూ.100 కోట్ల వ్యయంతో ఏర్పాటవుతున్న ఈ సంస్థ ద్వారా 100 మందికి ప్రత్యక్షంగా, 250 మందికి పరోక్షంగా ఉపాధి లభించనుందని చెప్పారు. వచ్చే ఏడాది జూలై నాటికి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి వేగంగా జరుగుతోందని, ఓర్వకల్లు పారిశ్రామిక హబ్, డ్రోన్ సిటీ వంటి ప్రాజెక్టులు యువతకు ఉపాధి అవకాశాలను విస్తరిస్తున్నాయని తెలిపారు. పైలట్ శిక్షణ కేంద్రం ఏర్పాటుతో విదేశాలకు వెళ్లే అవసరం తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ ఆదిత్య మాట్లాడుతూ రాష్ట్రంలో విమానయాన రంగ అభివృద్ధికి ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ పెద్ద పీట వేస్తుందని అన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, మెల్ స్టార్ ఏవియేషన్స్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ కశ్యప్, సెట్కూరు సీఈఓ డా. వేణు గోపాల్, కర్నూలు ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ విద్యా సాగర్, డీఐఓ ప్రవీణ్ రెడ్డి, డీఈ అమృత్ తదితరులు పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురైన పిల్లలను పరామర్శించిన ఎమ్మెల్యే.

ఆదోనినవంబర్ 11 ప్రభాతవార్త :



ఆదోని నియోజకవర్గం పరిధిలోని నాగలాపురం గ్రామంలో అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను ఎమ్మెల్యే పార్థసారథి మంగళవారం ఉదయం పరామర్శించారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని ఆయన వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తల్లిదండ్రులకు భరోసా ఇస్తూ, వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని స్పష్టం చేశారు. అంగన్వాడీ కేంద్రాల పరిసర ప్రాంతాలతో పాటు, పాఠశాలల పరిసర ప్రాంతాలలో పరిశుభ్రతను పాటించాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను ఆదేశించారు.

## జిల్లాలో విస్తృత తనిఖీలు..



కర్నూలు నవంబర్ 11 ప్రభాతవార్త ప్రతినిధి :

ఢిల్లీలో పేలుళ్ల నేపథ్యంలో జిల్లాలో పోలీసులు అప్రమత్తం అయ్యారు .జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు, పోలీసు జాగిలాలు, బాంబుస్క్వాడ్ బృందాలు జిల్లాలోని బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, ఓర్వకల్లు ఎయిర్ పోర్టు, దేవాలయాలు, మసీదులు, ముఖ్యమైన రహదారులు, టోల్‌గేట్లు, లాడ్జీలు, రద్దీ ప్రదేశాలలో వాహనాలు, అనుమానితుల కదలికలు, లగేజీలపై ప్రత్యేక నిఘా ఉంచి తనిఖీలు నిర్వహించారు. అనుమానిత వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే డయల్ 112కు గాని, డయల్ 100కు గాని, స్థానిక పోలీసులకు గాని సమాచారం అందించాలని ప్రజలకు జిల్లా పోలీసులు సూచించారు.



## రాష్ట్రంలో.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్..!

: రిలయన్స్ కన్స్యూమర్స్ ప్రొడక్ట్స్ లిమిటెడ్‌తో 5వేల మందికి ఉపాధి..
: రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమాన్ని సమతుల్యం చేస్తున్న ప్రభుత్వం..
: పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్




కర్నూలు, నవంబర్ 11, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాల వల్లే పరిశ్రమలు పెద్దఎత్తున రాష్ట్రానికి వస్తున్నాయని పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. మంగళవారం ఓర్వకల్లు మండలం బ్రాహ్మణపల్లిలో ఏర్పాటు చేస్తున్న రిలయన్స్ కన్స్యూమర్స్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ యూనిట్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గంలోని పెదఈర్లపాడు నుండి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రూ.3 వేల కోట్లతో నిర్మించనున్న ఈ పానీయాల ఉత్పత్తి యూనిట్ మెక్సికో తర్వాత రెండవ అతిపెద్ద యూనిట్‌గా నిలవనుందని పేర్కొన్నారు. ఐదు నెలల్లో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్థానిక యువత ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని



స్కిల్ సెంటర్లను కూడా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతినియోజకవర్గంలో డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలను సమీకరించి స్కిల్ సెంటర్ల అభివృద్ధిపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఎయిర్‌పోర్టులో ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ప్రారంభం కూడా ఈ దిశలో భాగమని, పైలట్ల కొరతను తీర్చడమే లక్ష్యమని వివరించారు. సిగాచి కెమికల్స్ వంటి సంస్థలు కూడా ఓర్వకల్లు ప్రాంతానికి రావడం ప్రభుత్వం విధానాల ప్రభావమని పేర్కొన్నారు. కెమికల్ ప్లాంట్లకు అనుకూలంగా రెడ్ జోన్ ఏర్పాటు చేసినందువల్ల..

• వివరాలు 2లో

## పర్యాటకరంగ అభివృద్ధికి.. స్థలాల పరిశీలన

శ్రీశైలం ప్రాజెక్ట్ నవంబర్11, ప్రభాతవార్త

పర్యాటక రంగ అభివృద్ధి కి సుండుపెంట లో అనువైన ప్రాంతాలను మంగళవారం నాడు నంద్యాల జిల్లా కలెక్టర్ జి రాజకుమారి క్షేత్రస్థాయి లో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సున్నిపెంట ప్రాంతంలో పర్యాటక రంగ అభివృద్ధికి అనువైన ప్రదేశాలను గుర్తించే క్రమంలో స్థానిక ఇరిగేషన్ శాఖ అతిథి గృహం కు సమీపం లో సుమారు 49 ఎకరాల స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. సున్నిపెంట, శ్రీశైలం సమీప ప్రాంతం కావడంతో, ఇక్కడ పర్యాటక రంగ అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాంతాన్ని ఆధునిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పరిశీలించిన 49 ఎకరాల స్థలంలో హోటళ్లు, రిసార్టులు, పార్కులు, పర్యాటక సదుపాయాలు, సాంస్కృతిక కేంద్రాలు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రాంతంలో పర్యాటక వసతులు విస్తరించడం ద్వారా భక్తులు, పర్యాటకులకు మరింత సౌకర్యాలు లభించడంతోపాటు స్థానిక ప్రజలకు



ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయన్నారు. పర్యాటక అభివృద్ధి కేవలం ఆర్థిక పరంగా కాకుండా, సామాజిక, సాంస్కృతిక ప్రగతికి కూడా దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డీఓ నాగజ్యోతి, టూరిజం శాఖ అధికారులు, తహసీల్దార్, శ్రీనివాసులు, తదితర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.




# ఆత్మకూరు ప్రభుత్వ కళాశాలలో.. అధ్యాపకుల సమన్వయ లోపాలు..!

**కళాశాల విద్యార్థులకు అధ్యాపకులు విధి నిర్వహణలో ఆలసత్వం వహిస్తే చర్యలు..! విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న అధికారి. ఒకరిపై ఒకరు అధ్యాపకులు విమర్శలు చేసుకోవడమే.. కారణాలు. ఒక అధ్యాపకుని టార్గెట్ చేయడం సమనయత్వ లోపమే.. ప్రిన్సిపల్‌కు తెలియకుండా ఫిర్యాదుల ఎలా చేస్తారంటూ అగ్రహం. 2025 - 2026 విద్యా సంవత్సరంలో కళాశాల విద్యార్థులకు మౌళిక సదుపాయాలు. జిల్లా వ్యాప్తంగా మోడల్ కళాశాలలు, ప్రభుత్వ కళాశాలలో సమస్యలు పరిష్కరిస్తాం. నంద్యాల జిల్లా ఇంటర్మీడియల్ జిల్లా అధికారి శంకర్ నాయక్.**




**ఆత్మకూరు, నవంబర్ 11, ప్రభాతవార్త :** ఆత్మకూరు ప్రభుత్వ కళాశాలలో అధ్యాపకుల సమన్వయ లోపాలతో సమస్యలు కళాశాల ప్రిన్సిపల్‌కు తెలియకుండానే జిల్లా అధికారులకు ఫిర్యాదులు అందడం సరైంది కాదని నంద్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌళాన అబ్దుల్ కలాం అజాద్ జయంతి వేడుకల సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు అధ్యాపకులు చదువు చెప్పి కలిసిమెలసి ఉండాల్సిన కళాశాలలో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ విద్యార్థుల భవిష్యత్ ఏవిదంగా ఉంటుందో అని కొందరు అద్యాపకులపై జిల్లా ఇంటర్ మ్రీడియట్ విద్యాశాఖ అధికారి అగ్రహం వ్యక్తం చేసిన్నట్లు సమాచారం. కళాశాలలో జరిగే ప్రతి విషయం ముందుగా ప్రిన్సిపల్ దృష్టికి ఎందుకు తీసుకెళ్లడం లేదని మీడియా ముందు అగ్రహించారు. కళాశాలలో అధ్యాపకులే విద్యార్థులకు చదువులు చెప్పి వారి భవిష్యత్‌ను తీర్చి దిద్దాల్సి ఉంది. కేవలం ఒకే అద్యాపకుడిని టార్గెట్ చేసి విద్యార్థుల నుంచి తోటి అధ్యాపకులన ఉంచి ఎలా ఫిర్యాదులు వస్తాయని ప్రశ్నించారు. కళాశాలలో ఇష్టారాజ్యంగా సమయపాలన పాటించకుండా విధులో అధ్యాపకులు ఆలసత్వం వహిస్తే కఠినమైన చర్యలు తీసుకోక తప్పదని ఘాట్‌గా హెచ్చరించారు. కళాశాలలో ఆ ఒక్క అద్యాపకుడుపై వచ్చిన ఫిర్యాదుల మేరకు విద్యార్థులతో రహస్య నివేదికను తీసుకెళ్లిన్నట్లు సమాచారం. తల్లిదండ్రులు కష్టపడి తమ పిల్లల భవిష్యత్‌కు అధ్యాపకులే దేవుళ్లుగా బావిస్తారు. సమన్వయ లోపాలతో కళాశాలలో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ కళాశాల ప్రిన్సిపల్‌కు తెలియకుండా ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకోక తప్పదని మీడియా ముందు ఘాట్‌గా హెచ్చరించారు.



# అంకిరెడ్డిపల్లెలో ఉరివేసుకొని యువకుడు మృతి



**కొలిమిగుండ్ల, నవంబరు 11, ప్రభాతవార్త:** కొలిమిగుండ్లమండల పరిధిలోని అంకిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన దాసరి శ్రీనివాసులు కుమారుడు దాసరి కార్తీక్‌కుమార్ (23) మంగళవారం తన ఇంటిలోని దంతెలకున్న కొక్కికి మంచం నవారుతో ఉరివేసుకొని మృతిచెందారు. గతంలో తన తల్లి చనిపోవడంతో డిప్రేషన్‌లోకి వెళ్లిపోయి మనస్థాపంతో జీవితంపై విరక్తిచెంది ఉరి వేసుకొని చనిపోయినట్లు మృతునితండ్రి దాసరి శ్రీనివాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల సిఐ రమేష్‌బాబు తెలిపారు.

# వైఎస్సార్‌సీపీ ప్రజా ఉద్యమర్యాలీ విజయవంతం చేయండి

**- మాజీ ఎమె ్మల్యే కాటసాని రామిరెడ్డి**



**బనగానపల్లె, నవంబరు 11,ప్రభాతవార్త:** మెడికల్ కళాశాలలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా అన్నినియోజకవర్గ కేంద్రాల్లో వైఎస్సార్‌సీపీ చేపట్టనున్న ర్యాలీని విజయవంతం చేయాలని బనగానపల్లె వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పిలుపునిచ్చారు, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలో నేడు నిర్వహించే ప్రజా ఉద్యమ ర్యాలీలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వైఎస్సార్‌సీపీ ప్రజా ఉద్యమాన్ని విజయవంతం చేయండి



**అవుకు రూరల్, నవంబరు 11, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబోయే ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబరు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీలకతీతంగా ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. నేడు ఉదయం 10 గంటలకు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్‌రెడ్డి అదేశాల మేరకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో వారి స్వగృహం నుండి మండల తహశీల్దార్ కార్యాలయం వరుకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందించడం జరుగుతుందని చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి తెలిపారు.

# గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి



**హాలహర్వి, నవంబరు11, ప్రభాతవార్త;** లబ్ధిదారులు గృహ నిర్మాణానలు వేగవంతం చేయాలని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని చింతకుంట, అర్ధగేరి గ్రామాల్లో ఆమె పర్యటించారు. గృహ నిర్మాణం పనులను పరిశీలించారు. గృహ నిర్మాణ సమస్యలపై లబ్ధిదారులతో మాట్లాడారు. మండలంలోని గ్రామీణ పీఎంఈవై పథకం కింద 595 గృహాలు మంజూరైనట్లు తెలిపారు. ఇందులో 256 గృహ నిర్మాణాలు పూర్తి అయ్యాయని తెలిపారు. గృహ నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు బిల్లులు మంజూరు కోసం జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. లబ్ధిదారులు గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈఓపీఆర్‌డీ నాగరాజు, హౌసింగ్ వర్క్ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సుమలత, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, నరసింహ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు



**గడివేముల, నవంబరు11, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు, పాఠశాల ఏ.ఓ. ఎంబీఎన్ రాఘవేంద్రరావు పాల్గొని ప్రసంగించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఒక ప్రముఖ భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు, విద్యావేత్త, కవి మరియు తొలి విద్యాశాఖ మంత్రి అని చెప్పారు. అరబిక్, ఇంగ్లిష్, హిందీ, పర్షియన్, బెంగాలీ వంటి అనేక భాషల్లో ప్రావీణ్యం సంపాదించాడన్నారు. 11 సంవత్సరాలపాటు భారతదేశ విద్యాశాఖ మంత్రిగా పనిచేశాడన్నారు. నవంబర్ 11న మౌలానా అబుల్‌కలాం జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటామని తెలిపారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ముఖ్య నాయకుడు అని, భారత జాతీయ కాంగ్రెస్‌లో కీలకపాత్ర పోషించాడన్నారు. మహాత్మాగాంధీతో సన్నిహితంగా పనిచేశారన్నారు. మనదేశంలో విద్యాభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి అబుల్ కలాం ఆజాదేనని ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలన్నారు. చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ సాధ్యమని చెప్పారు.ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 13న దేవనకొండ గ్రామ పంచాయతీ కూరగాయల మార్కెట్ వేలం పాట

**దేవనకొండ, నవంబరు11, ప్రభాతవార్త;**

ఈనెల 13వ తేదీన దేవనకొండ గ్రామ పంచాయతీ దినసరి కూరగాయల మార్కెట్ వేలం పాట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తుననట్లు పంచాయతీ కార్యదర్శి రఫీ తెలిపారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన ద్వారా మాట్లాడారు. ఆసక్తి గల వారు వేలంలో పాల్గొనవచ్చని, వేలంలో పాల్గొన్నవారు ధరావత్తు రూ.2 లక్షలు చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. వేలం పాట గెలుచుకున్న వారు వేలం ముగిసిన వెంటనే వేలం పాట మొత్తం ఒకేసారి అదే సమయంలో మొత్తం గ్రామ పంచాయతీకి చెల్లించాలన్నారు. వేలంలో మద్యం సేవించిన వారు, మతి స్థిమితం ఉన్న వారు పాల్గొనకూడదన్నారు. వేలంలో పాల్గొన్నవారు గ్రామ పంచాయతీకి ఎటువంటి బకాయిలు ఉండరాదని, ఈ వేలం భవిష్యత్‌లో రద్దు పరిచే పూర్తి అధికారం గ్రామ పంచాయతీకి ఉందన్నారు. నిర్ణీత కాలంలో జరిగే కష్టనష్టాలకు గ్రామ పంచాయతీ ఎటువంటి బాధ్యత వహించదన్నారు. హెచ్చుపాట పాడిన వారు మార్కెట్ హక్కును పొందిన వారు రూ.100 స్టాంపు కాగితంపై నిబంధనలకు కట్టుబడి ఉంటానని గ్రామ పంచాయతీ కార్యదర్శి వారికి అగ్రిమెంట్ చేసి ఇవ్వాలన్నారు.

# అల్లాబకాష్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గంగుల నాని



**ఆళ్లగడ్డ, నవంబరు 11,ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ మున్సిపల్‌పరిధిలోని 20 వార్డు (రామలక్ష్మీకొట్టాల) మాజీ కౌన్సిలర్ ముల్లా అల్లాబకాష్‌ను మంగళవారం మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పరామర్శించారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ అసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈకార్య క్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్_లు, పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం కేంద్రం ప్రారంభం

**వెల్దుర్తి, నవంబర్ 11, ప్రభాతవార్త :**



ప్రకృతి వ్యవసాయం ఉత్పత్తుల అమ్మకం కేంద్రాన్ని టాటా బిగ్‌బాస్కెట్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినట్లు రైతు సాధికారసంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఐఏఎస్ అధికారి శ్రీమతి నీరజ, జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజక్టు మేనేజర్ మాధురి తెలిపారు.వెల్దుర్తి జాతీయరహదారిలో ఏర్పాటుచేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం కేంద్రాన్ని టాటా బిగ్‌బాస్కెట్ సంస్థ వారితో కలిసి మంగళవారం పూజా కార్యక్రమాల అనంతరం రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. రాష్ట్ర ఆర్‌వైఎస్‌ఎస్ మార్కెటింగ్, సర్టిఫికెట్టు ప్రాజక్టు మేనేజర్ బిజయ్,సంస్థ ఉద్యోగులు పల్లవి, శ్రీలత, శివరాం, అనిల్‌రెడ్డి, ఎన్‌ఎఫ్ఏ మల్లికార్జునలు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ వెల్దుర్తి మండలం చుట్టుప్రక్కల గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయంతో పండించిన ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఇతరు ఉత్పత్తు లను రైతుల వద్ద నుంచి ఎలాంటి కమీషన్, తరుగు లేకుండా కొనుగోలు చేయడం జరుగుతుం దన్నారు. రసాయానిక ఎరువులు వాడకుండా ప్రకృతి వ్యవసాయంతో పండించే పంటలకు మార్కెట్ లో అధిక ధర లభిస్తుందన్నారు. ఏఇఓ అజయ,పత్తి_కొండ ట్రైనర్ సుధాకర్, మండల ఇంచార్జ్ జనార్ధన్, సిబ్బంది మునిరాజు, పరమేశ్వరుడు, అబ్దుల్లా, రవికుమార్, నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో బిజెపికి ప్రాధాన్యత ఎక్కడ

**–కేంద్ర నిధుల పనుల శంకుస్థాపన, భూమి పూజలకు సమాచారం కరువు**



**వెలుగోడు,నవంబరు 11,ప్రభాతవార్త:** మండల కేంద్రంలో మండల స్థాయి అధికారులు కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యులైన భారతీయ జనతా పార్టీకి ఎక్కడ ప్రాధాన్యత ఇవ్వడంలేదని మండల బిజెపి అధ్యక్షుడు పోతుల రాజశేఖర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం విలేకర్లతో ఆయన మాట్లాడుతు రాజకీయనాయకులు, ప్రజాప్రతినిధులు కూటమి ప్రభుత్వఓలని భాగసస్వాములుగా అందరూ కలిసి కట్టుగా ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్ళాలని ఒక ప్రక్క నాయకులు చెబుతున్న మండల అధికాఆరులు బిజెపి నాయకులకు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం విద్దూరంగా ఉందన్నారు. తాము మండల స్థాయి అధికారులకు బిజెపి మండల స్థాయి నాయకుల ఫోన్ నెంబర్లు ఇచ్చిన కూడా తమకు సమాచారం ఇవ్వడంలేదన్నారు. కేంద్రం నిధులతో ప్రారంభమయ్యే శంకుస్థానకు, భూమి పూజలకు పిలువడం లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ అభివృద్ధి కర్యక్రమాలకు సంభంధించిన పోటోలు, వీడియో క్లిప్పింగులు బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులకు ససమాచారం ఇవ్వలేక పోతున్నామన్నారు. మండల అధికారులు ప్రోటకాల్ ప్రకారం అన్ని శిలాఫలకాలపై ప్రధాన మంత్రి పోటో ఉండేలా చూడాలని ఆయన అధికారులను కోరారు.

# రైల్వేస్టేషన్‌లో బాంబు స్క్వాడ్‌లతో పోలీసుల తనిఖీలు



**ఆదోనిలీగల్, నవంబరు11, ప్రభాతవార్త;** ఇటీవల ఢిల్లీలోని ఎర్రకోట వద్ద ఉగ్రవాదుల బాంబు పేలుళ్ల ఘటన జరిగిన నేపథ్యంలో కర్నూలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదోని డీఎస్పీ హేమలత ఆధ్వర్యంలో ఆదోని టూటౌన్ సీఐ ఎన్.రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలో మంగళవారం పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. రైలే ్వస్టేషన్, పార్కులు, బస్టాండులు తదితర ప్రాంతాల్లో బాంకు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో తనిఖీలు చేపట్టారు. రైలే ్వస్టేషన్‌లో ప్రయాణణకలు బ్యాగ్‌లను తనిఖీలు చేశారు. ముందస్తు జాగ్రత్తగా మతానికి సంబంధించిన చర్చీలు, మసీదుల ప్రాంతాల్లో కూడా తనిఖీలు నిర్వహించారు. లిక్విడ్, ప్రేలుడు పదార్థాలు లాంటి వాటిపై నిఘా చర్యలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తులపై ఆరా తీశారు. కర్నూలుకు చెందిన బి.డి.టీమ్ (బాంబ్ డిస్పోజల్ టీం), ఇన్‌చార్జి శ్రీనివాసరాజు, రైలే ్వ జీఆర్‌పీ ఎస్ఐ కె.గోపాల్, ఆర్‌పీఎఫ్ ఎస్ఐ మల్లేశ్వరయ్యలు పాల్గొని ముమ్మర తనిఖీలు చేపట్టారు. ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని సీఐ రాజశేఖర్‌రెడ్డి సూచించారు. వివిధ ప్రాంతాలోల అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ దాడుల్లో కర్నూలుకు చెందిన డాగ్ గ్రేసీ, టూటౌన్, రైలే ్వ పోలీసులు పాల్గొన్నారు.

# ఉల్లి పంటను దున్నుసిన రైతున్న



**గోనెగండ్ల,నవంబరు,11,ప్రభాతవార్త :** గత కొన్ని రోజులుగా ఉల్లి పంటకు గిట్టుధర పలకడం లేదు.దీంతో ఉల్లి పంటను సాగు చేసిన రైతున్నలు బోరుమంటున్నారు.చేసేది లేక కోతకోసి అమ్మకాలు జరిపితే కూలీలకు కూడా గిట్టు బాటు కాదని తలచిన నెరుడుప్పల రైతు హుసేనప్ప మంగళవారం ట్రాక్టర్‌తో ఉల్లి పంటను దున్నేశాడు.ప్రభుత్వం ఉల్లి పంటను సాగు చేసిన ప్రతి రైతుకు హెక్టార్‌కు రూ.50వేలు ఇస్తామన్నారు.ఇప్పటి వరకు ఇవ్వలేదని రైతులు ఆరోపిస్తున్నారు. గత 15రోజులుగా ప్రతి మండలంలో ఏదో ఒక గ్రామంలో ఉల్లి పంటను మూగజీవాలకు గ్రాపంగా వదులడం,లేదా ట్రాక్టర్‌తో దున్నివేయడం,ప ంటను అలాగే పొలంలో వదిలివేస్తున్న సంఘటనలు జరుగుతున్నాయి.ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటం ధర రూ.500 నుంచి రూ.800లోపే ధర పలుకుతుంది.నాణ్యత పట్టి ధర పలుకుతుంది. కనిష్ట ధర రూ.500,గరిష్ట ధర రూ.800లోపే పలుకుతుంది. మార్కెట్‌కు పోతే కనీసం ధర కూడా పలకకపోవడంతో పాటు రవాణా ఖర్చులకు కూడా రావని తలచి ఇక చేసేది లేక రైతులు పొలాల దగ్గరనే వ్యాపారులకు క్వింటం ధర రూ.500 నుంచి రూ.600లోపే విక్రయిస్తున్నారు.మరి కొంత మంది రైతులు ఆటోలలో ఉల్లి బస్తాలను వేసుకొని గ్రామాలలోని వీదుల్లో తిరుగుతూ రూ.100కు ఆరు కేజిల ప్రకారం అమ్మకాలు జరుపుతున్నారు.ఈ ఏడాది దిగుబడి కూడా సగంకు పడిపోయింది. ఎకరంలో 300బస్తాలు దిగుబడి రావాల్సి ఉండగా 200 బస్తాలకు మించి దిగుబడి రాలేదని రైతులు తెలుపుతున్నారు.

**–: మార్కెట్‌కు తీసుకువెళ్లడం దండగనని దున్నేశాను:–** హుసేనప్ప రైతు నెరుడుప్పల రెండు ఎకరాలలో ఉల్లి పంటను సాగు చేశారు.పెట్టుబడి కింద రూ.1.50లక్షలు అయింది.తీర పంట చేతికి వచ్చే సమయంకు గిట్టుబాటు ధరలేదు.కర్నూలు మార్కెట్‌లో క్వింటంకు ధర రూ.800 పలుకుతుంది.అది కూడా మంచి క్వాలీటి ఉన్న ఉల్లికి మాత్రమే మిగతా ఉల్లికి రూ.500 నుంచి రూ.600లోపే ఈ ఏడాది వాతవరణం మార్పు అకాలవర్షల కారణంగా పంట దిగుబడి కూడా సగానికి సగం తగ్గిపోయింది.మార్కెట్‌లో గిట్టుబాటు ధర లభించక పోవడంతో పంటను కోస్తే కూలీలకు కూడా గిట్టుబాటు రాదు అని చేసేది లేక మంగళవారం రెండు ఎకరాలలో పండిన ఉల్లి పంటను ట్రాక్టర్‌తో దున్నివేశాను.ప్రభుత్వం ఉల్లి పంటసాగు చేసుకున్న రైతులకు హెక్టార్ కు రూ.50వేలు ఇస్తామన్నారు.ఇప్పటి వరకు ఇవ్వలేదు.

# నేడు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**- మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి**



**మంత్రాలయం, నవంబరు11, ప్రభాతవార్త;** మంత్రాలయంలో బుధవారం ఉదయం 10 గంటలకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి అధ్యక్షతన వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలతో పాటు వైఎస్సార్సీపీ శ్రేణులతో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మంగళవారం తెలిపారు. కోసిగి, మంత్రాలయం, కౌతాళం, పెద్దకడబూరు మండలాల నుంచి పార్టీ నాయకులు, గ్రామ నాయకులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, పార్టీ అనుబంధ కమిటీ సభ్యులు, కన్వీనర్లు, విద్యార్థులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భారీ ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



**హొళగుంద, నవంబరు11, ప్రభాతవార్త;** భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను మంగళవారం మండలకేంద్రమైన హొళగుందలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఎం.అమానుల్లా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. మౌలానా అబుల్‌కలాం ఆజాద్ ఒక ప్రముఖ భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు, విద్యావేత్త, కవి మరియు తొలివిద్యాశాఖ మంత్రి అని,మనదేశంలో విద్యాభివృద్ధికి బాటలు వేసిన తొలి బాటసారి అబుల్ కలాం ఆజాదేనని ఆయన సేవలను కొనియాడారు. ప్రతిఒక్కరూ అబుల్‌కలాం ఆజాద్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పత్తికొండలో హాస్టళ్ళను తనిఖీ చేసిన డిప్యూటి డైరెక్టర్



**పత్తికొండ,నవంబరు 11,ప్రభాతవార్త:** పట్టణంలోని హస్టల్–2 ను జిల్లా అధికారి డిప్యూటి డైరెక్టర్ రాధిక ఆకస్మిక తనిఖీలు చేశారు. మంగళవారం తనిఖీలలో భాగంగా విద్యార్థులకు సక్రమంగా మెను ప్రకారం ఆహారం ఇస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. అనంతరం బాలికల వసతి గృహం కూడా ఇంటిగ్రేటెడ్ మౌళిక వసతులను పరివీలించి రికార్డులను తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులతో బాగా చదువుకొని మంచి పర్సేంటేజితో ఉత్తీర్ణత సాధించాలని వారికి సూచించారు. ఎస్‌ఢభ్యూఓ బాబు, వెంకట్‌రాముడు, నాగరాజు, పావని తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాలతో తనిఖీలు

**వెలుగోడు,నవంబరు 11,ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వెలుగోడు మండలంలోని ఏపి మోడల్ సస్కూల్, కెజిబివి నందు హాస్టల్, తరగతి గదులను మండల ప్రత్యేక అధికారి హీరానాయక్, మండల తహసిల్దార్, ఎంపిడివో ఆకస్మిక తనిఖీలు చేశారు. మధ్యాహ్న భోజనం, టాయిలెట్స్ పరిశుభతను పరిశీలించారు. విద్యార్థుల అభ్యాసన నైపుణ్యాలను పరిశీలించారు. కెజిబివి నందు నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి భవన నిర్మాణాలను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వేల్పనూరు గ్రామ పంచాయితీ నందు ఉన్న ఎస్సీ బాలుర సంక్షేమ వసతి గృహాన్ని పరిశీలించి విద్యార్థులతో వారి లక్ష్యాలను గురించి ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడివో, పంచాయితీ కార్యదర్శి, ఎస్‌బిఎం మండల కో ఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం ఇవ్వాలి



**రుద్రవరం, నవంబరు 11, ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారంతో కూడిన ఆహార పదార్థాలను చిన్నారులకు ఇవ్వాలని తహశీల్దార్ దోని అల్‌ప్రెడ్ అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని చిన్నకంబలూరు గ్రామంలో 1వ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి పిల్లల చదువు ఆరోగ్యం, వారికి తినిపించే ఆహారపదార్థాల గురించి విచారించారు. బియ్యం, కందిబేడలు, చక్కర, గుడ్ల నాణ్యత పరిశీలించారు.చిన్నారులకు ఇచ్చే ఆహారపదార్థాలు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో 18 పిల్లలు ఉండాల్సి ఉండగా 10 మంది హాజరయ్యారన్నారు.మిగతావారు నిదానంగా వస్తారన్నారు. వారు చిన్నారుల తల్లులను విచారించగా వారు కూడ అంగన్‌వాడీ కేంద్రం సేవలపై సంతృప్తివ్యక్తం చేశారన్నారు.

# గనేకల్ శ్రీ బంగారమ్మ అవ్వ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న గుడిసె ఆది కృష్ణమ్మ



**ఆదోని రూరల్, నవంబర్ 11, ప్రభాతవార్త ;** ఆదోని మండలం గణేకల్ గ్రామంలో శ్రీ బంగారమ్మ గుడి పునర్నిర్మాణం జరుగుతుంది. గ్రామ పెద్దలు ఆహ్వానం మేరకు శ్రీ బంగారం అవ్వ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను. బంగారం అవ్వ ఆశీస్సులు ఆదోని ప్రజలందరికీ ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని బంగారం అవ్వకు పూజలు నిర్వహించి వేడుకోవడం జరిగింది. దశాబ్దాలుగా గణేకల్ గ్రామంలో శ్రీ మంగామారమ్మ పూజలు నిర్వహిస్తున్నారు గుడిని పునర్నిర్మాణం చేయడంతో మరియు విగ్రహ ప్రతిష్టాపన నిర్మించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కనేకల్ గ్రామ పెద్దలు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎక్స్ సర్పంచ్ కపాటి మాధవ్ మల్లయ్య, బంగారు బాబు, ఎల్లప్ప, సుంకన్న సవారి తిమ్మప్ప లక్ష్మన్న బెస్త ఓంకార్ ఎక్స్ ఎంపీపీ మురళి కల్లుబాయి మల్లికార్జున సాదిక్ వలి లక్ష్మీనారాయణ రాఘవరెడ్డి ముని వెంకటేష్ హనుమంతు రామాంజి బసవరాజ్ హుస్సేనప్ప మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్..!

(మొదటి పేజీ తరువాయి ) : రానున్న రోజుల్లో మరిన్ని పరిశ్రమలు ఆకర్షితమవుతాయని తెలిపారు. అదేవిధంగా రూ.23 వేల కోట్లతో సెమీ కండక్టర్ పరిశ్రమ, రూ.7 వేల కోట్ల విలువైన అగస్త్య సోలార్ ప్రాజెక్టులు కూడా ఈ ప్రాంతంలో అమలవుతున్నాయని వివరించారు. స్థిరమైన ప్రభుత్వం కొనసాగితే రాష్ట్రం దుబాయ్, సింగపూర్‌ల మాదిరిగా అభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమతుల్యం చేస్తున్న ఏకైక నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని మంత్రి పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ, కర్నూలు జిల్లాలో ఆరు ప్రాజెక్టులు, మూడు ఎంఎస్‌ఎంఈ పార్కులు ముఖ్యమంత్రి సమక్షంలో శంకుస్థాపన జరిగిందని చెప్పారు. బ్రాహ్మణపల్లి ఎంఎస్‌ఎంఈ పార్క్ కోసం 36.56 ఎకరాలు కేటాయించారని, రిలయన్స్ యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 5,200 మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ, 2014లో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం ఓర్వకల్లు మండలం ఇండస్ట్రియల్ హబ్‌గా తీర్చిదిద్దబడిందని తెలిపారు. ఆసియాలోనే అతిపెద్ద సోలార్ పార్క్, ఎయిర్‌పోర్ట్, డీఆర్‌డీఓ, జైరాజ్ స్టీల్ ప్లాంట్ వంటి ప్రాజెక్టులు కర్నూలుకు రావడం అభివృద్ధికి నిదర్శనమని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ముందుకు సాగుతోందని, ఇప్పటివరకు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని వివరించారు. జపాన్, దక్షిణ కొరియా, చైనా లాంటి దేశాల్లో మాత్రమే ఉన్న సెమీ కండక్టర్ పరిశ్రమ ఇప్పుడు రాయలసీమలోని ఓర్వకల్లు మండలానికి రావడం గర్వకారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు మల్లెల రాజశేఖర్, ఆర్డీఓ సందీప్ కుమార్, ఏపీఐఐసి జోన్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, రిలయన్స్ వైస్ ప్రెసిడెంట్లు అర్పన్ బసు, కిషన్, దామోదర్ రావు, పారిశ్రామికవేత్త సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శంకర్..దాదా..!

(మొదటి పేజీ తరువాయి ) : పలు అనుమానాలు వ్యక్తమోతున్నాయి.

గత కొన్నేళ్ల క్రితం బంగారు దుకాణంలో గుమాస్తా గా పని చేసేవాడు. అనంతరం దుకాణం నుంచి ఆరేళ్ల క్రితం బయటకు వచ్చి షరఫ్ బజార్ లో స్వంతంగా ఓ బంగారు దుకాణం అద్దెకు తీసుకున్నాడు. ఇక్కడి నుండి బంగారు దుకాణం అడ్డుపెట్టుకొని గోల్డ్ స్కీం పేరుతో కార్యకలాపాలు ప్రారంభించాడు. ఒక్కొక్కరు కనీసం నెలకు రూ. 2500 ప్రకారం ఇలా 20 నెలలు కడితే ఆరోజు బంగారం ధర ఏంత ఉంటే ఆ ధరకు సంబంధించిన బంగారం ఇస్తానని నమ్మబలికాడు. ప్రజలను ఆకర్షించేందుకు, నమ్మకం కలిగించేందుకు ఆరంభంలో కొంతమందికి చెప్పినట్లుగానే బంగారం ఇవ్వడం జరిగింది. దీంతోపాటు ఆకర్షణీయంగా ఉన్న గోల్డ్ స్కీం కార్డులు జారీ చేయడంతో చాలా మంది ఈ శంకర్ దాదా ను నమ్మారు. మొదట్లో అంతా బాగానే నడిచింది. ఇది చూసిన జనం మరింతగా ఆకర్షితులయ్యారు. అప్పులు చేసి మరీ లక్షలకు లక్షలు ఈ శంకర్ దాదాకు దాదాపు 500 మంది సభ్యులు పెట్టుబడి పెట్టారు. ఇలా 500 మంది సభ్యుల నుంచి నెలకు రూ. 2500 ప్రకారం రూ.12,50,000లు వసూలు చేయడం జరిగింది. ఇలా తన వ్యాపారం ఐదేళ్లుగా సాగింది. నెల నెలా స్కీం పేరుతో 20 నెలలు గడిచిన తరువాత సభ్యులకు బంగారం ఇవ్వలేదు.. డబ్బులు తిరిగి ఇవ్వలేదు. దీంతో బాధితులు బంగారు వ్యాపారి చేతిలో మోసపోయినట్లు తెలుసుకొని లబోదిబోమంటున్నారు.

ఒక వ్యక్తి శంకర్ దాదాకు రూ. 10 లక్షలు ఇచ్చి తన కూతురు పెళ్లికి బంగారం కావాలని అడిగితే పెళ్లికి ఇస్తానని చెప్పి డబ్బులు తీసుకుని ఈ రోజు రేపు అంటూ కాలయాపన చేస్తూ చివరికి అప్పుల్లో కూరుకుపోయాయని నా దగ్గర ఒక్క రూపాయి కూడ లేదని మాయ మాటలు చెప్పి మోసం చేశాడని బాధితులు వాపోతున్నారు.ఈ శంకర్ దాదాకు కొంత మంది వ్యక్తుల అండదండలతో కలిసి గోల్డ్ స్కీం ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఐదేళ్లపాటు సజావుగా కార్యకలాపాలు నిర్వహించి ప్రజల నుంచి కోట్లాది రూపాయలు పోగు చేసుకున్న తర్వాత, నిర్వాహకుడు దుకాణంకు తాళాలు వేసి కనుమరుగయ్యాడు. తాము మోసపోయామని గ్రహించిన బాధితులు లబోదిబోమంటున్నారు. ప్రజల సోమ్ముతో ప్లాట్లు కొని , విలాసవంతమైన భవనాన్ని నిర్మించుకున్నట్లు తెలిసింది. వడ్డీ వ్యాపారుల దగ్గర నుంచి కూడ లక్షలాది రూపాయలు వడ్డీకి తీసుకుని వారికి కూడా కుచ్చుటోపీ పెట్టడంతో జిల్లాలో ఈ శంకర్ దాదా (స్కాం) చర్చనీయాంశంగా మారింది. దీంతో బంగారు వ్యాపారి శంకర్ దాదా పేరుపై ఏలాంటి ఆస్తులు కూడ లేకపోవడంతో ఈ శంకర్ దాదా గోల్డ్ స్కీంలో మోసపోయిన బాధితులు ఒక్కొక్కరుగా పోలీసులను ఆశ్రయించేందుకు కూడా సిద్ధమయ్యారు. ఇలాంటి వ్యక్తులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. తక్కువ సమయంలో అత్యధిక వడ్డీ, గోల్డ్ స్కీం పేరుతో బంగారం ఇస్తామని చెప్పే మాయమాటలను నమ్మవద్దు. 56 శాతం లాభం రావడమే కష్టంగా ఉన్న ఈ రోజుల్లో నూటికి నూరు శాతం లాభాలు వస్తున్నాయంటే ప్రజలు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి. ఎవరో పెట్టారని, వారికి లాభాలు వచ్చాయని గుడ్డిగా ఇలాంటి శంకర్ దాదాలను నమ్మి మోసపోకండి.

# కుష్టు వ్యాధిపై అపోహలు తొలగించాలి..!

**– డాక్టర్ నభ**




**జూపాడుబంగ్లా, నవంబర్ 11, ప్రభాతవార్త :** కుష్టు వ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహలను పూర్తిగా తొలగించి, వ్యాధిగ్రస్తులను గుర్తించడానికి నిర్వహించే ఇంటింటి సర్వేను విజయవంతం చేయాలని వైద్యాధికారి డాక్టర్ సభ కోరారు. స్థానిక ప్రాంజమి ఆరోగ్యకేంద్రంలో మంగళవారం కుష్టువ్యాది ఇంటింటి సర్వేపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సభ మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి 30 వరకు కుష్టువ్యాధి గుర్తింపునకు చేపట్టే ఇంటింటి సర్వేను పగడ్బందిగా నిర్వహించాలన్నారు. కుష్టువ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరినీ సర్వేలో గుర్తించి సత్వరమే వైద్యసేవలు అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కుష్టువ్యాధిని ప్రాంజమిక దశలోనే గుర్తించి వైద్య సేవలు అందిస్తే ఆరు నెలల్లో పూర్తిగా నయమవుతుందన్నారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ రాముడు మాట్లాడుతూ 13 రోజులు నిర్వహించే లెప్రస్సీ సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యాధి లక్షణాలు ఎంత గుర్తిస్తే నివారణ అంత సులువతుందన్నారు. వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వం ఉచింతగా వైద్యం అందిస్తుందన్నారు. ఇంటింటికి వెళ్లి సర్వే చేసే వైద్యసిబ్బందికి, ఆశ కార్యకర్తలకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం కుష్టువ్యాది నివారణపై వైద్యసిబ ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ వహబ్, ఆరోగ్య పర్యవేక్షకురాలు విజయ లక్ష్మమ్మ, అరోగ్యకార్యకర్తలు, ఎమ్ఎల్‌హెచ్‌పిలు, ఆశ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆజాద్ మౌలానా సేవలు చిరస్మరణీయం..



**కోసిగి, నవంబరు 11, ప్రభాతవార్త :** భారతదేశ తొలి విద్యామంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, దార్శనికుడు, విద్యావేత్త అయిన మౌలానా అబ్దుల్ కలాం అజాద్ సేవలు చిరస్మరణాయమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరిమళా దేవి అన్నారు.. భారతదేశ తొలి విద్యామంత్రి మౌలానా ఆజాద్ 138వజయంతి వేడుకలను పాఠశాల బాలికల మద్య ఘనంగా జరుపుకున్నారు. హెచ్.ఎం.పరిమళ దేవి మాట్లాడుతూవిద్యారంగంలో ఆధునిక భారతదేశానికి బలమైన పునాది వేసిన ఆజాద్ విద్యను జాతీయ పురోగతికి కీలక సాధనంగా భావించారన్నారు.ఆయన చూపిన మార్గంలోనే దేశం నేటి విద్యా విధానాలు రూపొందించుకుంటోం దన్నారు.. 1888 నవంబరు 11వ తేదిన జన్మించినమౌలానా ఆజాద్ బలమైన ఇస్లామిక్ విద్యా నేపథ్యంతో పాటు చిన్న వయసులోనే అరబిక్, పార్షియన్, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషలపైప్రావీణ్యం సంపాదించారని తెలిపారు.. పాఠశాల విద్యతో పాటు చరిత్ర, తత్వశాస్త్రం, సాహిత్యం, విజ్ఞానం వంటి విభిన్న రంగాలపైఆసక్తి కనబరిచి చిన్న వయసులోనే స్వీయ పఠనం ద్వారా విస్తృత జ్ఞానం సంపాదించారని కొనియాడారు. అనంతరం బాలికలతో కలసి మహిళా ఉపాధ్యాయులు మౌలానా ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లలర్పించారు..

## ఉరుకుంద ఈరన్నస్వామివారి దేవాలయ అభివృద్ధికి విరాళం



**కౌతాళం, నవంబరు11, ప్రభాతవార్త;** ప్రసిద్ధి గాంచిన ఉరుకుంద ఈరన్నస్వామివారి దేవాలయ అభివృద్ధికి హైదరాబాద్‌కు చెందిన బి.లక్ష్మీకాంత్‌శెట్టి అనే భక్తుడు మంగళవారం రూ.50,116 విరాళంగా అందజేశారు. బి.లక్ష్మీకాంత్‌శెట్టి కుటుంబ సభ్యులతో స్వామివారిని దర్శించుకున్నారు. వారికి దేవస్థానం వారు స్వామివారి శేషవస్త్రాలు, లడ్డూ ప్రసాదం, బాండ్ పేపర్ ఇచ్చి ప్రత్యేక దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా భక్తుడు బి.లక్ష్మీకాంత్‌శెట్టి మాట్లాడుతూ ఉరుకుంద ఈరన్న స్వామివారిని తమ ఇంటి ఇలవేల్పుగా కొలుస్తున్నామన్నారు. స్వామివారి ఆలయ అభివృద్ధికి ముమ్మందు కూడా తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఆలయ పర్యవేక్షకులు జె.కె.మల్లికార్జున, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## పండ్ల తోటల పెంపకంతో రైతులకు అధిక దిగుబడులు



**క్రిష్ణగిరి, నవంబర్11, ప్రభాతవార్త :** పండ్ల తోటల పెంపకంతో రైతులు అధిక దిగుబడులు సాదించ వచ్చుచనని అంబుడ్స్‌మెన్ సురేంద్రకుమార్ అన్నారు. మంగళవారం రోజు మండల ఉపాది ఏ.పి.ఓ నాగ సులోచనతో కలిసి బాపలదొడ్డి, క్రిష్ణగిరి, కోయిలకొండ గ్రామాల్లో చీనీ తోటలను పరిశీలించారు. రైతులకు పంట సాగుపై పలు సూచనలు చేశారు. మంచి మెళుకులు పాటిస్తే రైతు లు అధిక దిగుబడులు సాదించవచ్చునన్నారు.ఈప్రాంతం పండ్ల తోటలకు అనుకూలంగా ఉంటుందన్నారు. నీటి వసతి ఉన్న రైతులుఅధికారు లను కలిస్తే సబ్సిడిపై డ్రిప్ పరికర రాలు,బిందునీటి సేద్యం మరియు మొక్కలను అందజేస్తామన్నారు.రైతులు స్థానికంగా ఉన్న వ్యవసాయ అధికారులను కలిసిసమ స్యలు తెలియజేస్తే పలు సూచనలు తెలియజేస్తా రన్నారు.ఈ అవకాశాలను రైతులు ఉపయోగించుకొని అధిక దిగుబడులు సాధించాలన్నారు. ఉపాది ఫీల్డు అసిస్టెంట్స్,టెక్నికల్ అసిస్టెంట్స్,అగ్రికల్చరల్ అధికారులు పాల్గొన్నారు.

## వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రణాళికబద్దంగా కృషిచేయాలి

**– కస్తూరిభా గాంధీ విద్యాలయాల రాష్ట్ర సంచాలకులు డి.దేవానంద్‌రెడ్డి**



**కర్నూలు విద్య, నవంబరు 11, ప్రభాతవార్త:** పదవతరగతి మరియు ఇంటర్మిడియట్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికబద్దంగా కృషిచేయాలని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాల (కేజీబివి) రాష్ట్ర సంచాలకులు డి.దేవానంద్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలోని 26 కేజీబివిల ప్రిన్సిపాల్స్‌లతో మంగళవారం వర్చువల్ స్టూడియో కర్నూలు నందు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల విద్యాప్రమాణాలు పెంచేందుకు విజయపథం కార్యక్రమాన్ని జూలై 15 నుండి ప్రారంభించామని దాన్ని సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రిన్సిపాళ్లపై ఉందన్నారు. గతంలో పరీక్షలకు ముందు మాత్రమే ప్రత్యేక తరగతులు నిర్వహించేవారని అయితే ఈసారి ప్రారంభం నుంచే రోజువారి పరీక్షలు ఉదయం స్టడీ అవర్స్ వంటి కార్యక్రమాలు నిరంతరం కొన సాగించాలని తెలిపారు. చదువులో వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక పాఠ్యాం శాలు బోధించాలన్నారు. భోజనం వండేటప్పుడు పరిశుభ్రతపై దృష్టిపెట్టాలని సూచించారు. అన్ని పాఠశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో పర్యవేక్షన మరింత బలో పేతం చేయనున్నట్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి మరియు అదనపు పథక సమన్వయకర్త ఏపీ సమగ్ర శిక్ష కర్నూలు ఎస్ సామ్యూల్ పాల్, జీసీడీవో యం.మేరి స్నేహలతఅధికారులు పాల్గొన్నారు.

## తక్కువ పెట్టుబడితో.. అధిక దిగుబడులు సాధించాలి



**మహానంది, నవంబరు 11, ప్రభాతవార్త:** రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం మహానంది మండలపరిధిలోని గాజుల పల్లె గ్రామంలో మండల వ్యవసాయశాఖ అధికారి నాగేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు, జీవన ఎరువులు వాడటం ద్వారా ఆరోగ్యాన్ని మానవాళి ఆరోగ్యాన్ని పర్యావరణాన్ని కాపాడుకోవచ్చున్నారు. గోపవరం సొసైటి చైర్మన్ ఉమామహేశ్వర్‌రెడ్డి, ఉద్యాన శాఖాధికారి హరేంద్ర, పశువైద్యాధికారి శివానంద్, వ్యవసాయ విస్తరణాధికారులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, గ్రామ ఉద్యానశాఖాధికారి విశ్వదా, సీనియర్ నాయకులు రవిస్వామి పాల్గొన్నారు.

## నందిపాడులో ముగ్గురిపై కేసు నమోదు

**కొలిమిగుండ్ల, నవంబరు 11, ప్రభాతవార్త:**

కొలిమిగుండ్ల మండల పరిధిలోని నందిపాడు గ్రామానికి చెందిన గుండ్ల గొల్ల యల్లమ్మ భర్త చౌడయ్యకు చెందిన పొలంను తన కూతుళ్లు అయిన నాగలక్ష్మీ. కళావతులకు తనకు తెలియకుండా నందిపాడు గ్రామానికి చెందిన గొల్ల బాలయ్యకు గుత్తకు ఇచ్చారని సోమవారం తనకు తెలియకుండా తనపొలంలోకి గొల్ల బాలయ్య ట్రాక్టర్‌తో వెళ్లి సేద్యం చేస్తుండగా నా పొలంలో ఎందుకు సేద్యం చేస్తున్నారని అడిగినందుకు అక్కడే ఉన్న నాగలక్ష్మీ, కళావతిలు నన్ను కింద పడేసి కాళ్ల చేతులతో కొట్టారని తర్వాత నేను పోలీస్‌స్టేషన్‌కు వస్తుండగా గొల్ల బాలయ్య నన్ను అడ్డగించి కొట్టారని గుండ్ల గొల్ల యల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వీరి ముగ్గురిపై కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల సిఐ రమేష్‌బాబు తెలిపారు.

## గిరిజన పేద కుటుంబంలో విద్యా కుసుమాలు..



**నంద్యాల, నవంబర్ 11, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మారుమూల గిరిజన ప్రాంతాలకు చెందిన నంద్యాల జిల్లా వాసులు ఎంబిబిఎస్ చెట్లు దక్కించుకోవడంతో యావత్ గిరిజన జాతికే గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ కొని యాడారు. మంగళవారం పాణ్యం మండలం కాటసాని రాంభూపాల్ రెడ్డి తండకు కు చెందిన కృష్ణ నాయక్ అలియాస్ కిట్ట శాంతి బాయి లకు జన్మించిన ఇద్దరు కుమారులు 2005 సంవత్సరం మెడిసిన్ లో ఎంబిబిఎస్ సీట్లు దక్కించుకున్నారు. ఒకే కుటుంబంలో గిరిజన విద్య కుసుమాలు ఎంబిబిఎస్ సీట్లు దక్కించుకోవడం యావత్ గిరిజన జాతికే గర్వకారణమని పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మరియు రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్ రాంభూపాల్ రెడ్డి తాండకు చేరుకొని వారి కుటుంబానికి అభినందించి శాలువతో సత్కరించారు.రాజు నాయక్ మాట్లాడుతూ గిరిజన కుటుంబాలు రెక్కాడితే డొక్కాడని పరిస్థితుల్లో ఆ కుటుంబం ఉన్నాయని మారుమూల గిరిజన ప్రాంతాల్లో జన్మించి ఇద్దరి కుమారులను కూలి పనులు చేసుకొని గౌండ పని చేసుకుంటూ తమ పిల్లలను చదివించుకుంటూ ఎన్నో కష్టాలు పడి వారి భవిష్యత్తుకు దారి చూపిస్తూ ఇబ్బందులు పడ్డారన్నారు. ఇప్పటికీ సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న ఆ కుటుంబం కు మెడిసిన్ లో ఎంబిబిఎస్ సీట్లు సొంత జిల్లాకు కర్నూల్ లోనే కుమారులకు రావడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకొని సహాయ సహకారాలు అందించాలని రాజు నాయక్ కోరారు.

## ప్రభుత్వం వెంటను మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



**నందికొట్కూరు,నవంబరు 11,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని మల్యాల గ్రామంలో నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఏ.రాజశేఖర్, వ్యయవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.నాగేశ్వర్‌రావు మాట్లాడుతు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం 2400 మద్దతు ధరతో మొక్కజొన్న పంటను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చి ఇంత వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా కాలయాపన చేస్తున్నదని దీంతో దళారీల చేతిలో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని వారు తెలిపారు. ఉల్లి రైతులను ఆదుకుంటాము రూ.50 వేలు ఇస్తామని ఇంత వరకు ఆ ఊసేలేదని వెంటనే ఉల్లి రైతులను ఆదుకోవాలన్నారు. మొక్కజోన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకై ఈ నెల 12వ తేదీన పట్టణంలోని పటేల్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వరు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్టీయు ఆధ్వర్యంలో నూతన ఉపాధ్యాయులకు సర్వీసు పుస్తకాలు పంపిణి



**ఆలూరు,నవంబరు 11,ప్రభాతవార్త:** స్తానిక ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలుర 1లో మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల -2లో ఉపాధ్యాయులు అందరికి సర్వీసు పుస్తకాలను ఎస్‌టియు తరపున ఉచితంగా పంపిణి చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర నాయకులు నాగరాజు మాట్లాడుతు ధీర్ఘకాలికంగా ఉపాధ్యాయులు ఎదుర్కోంటున్న సమస్యలపై నూతన ఉపాధ్యాయులకు తెలియజేస్తు సంఘ నియమ నిభంధనావళీ మరియు విధుల పట్ల ఉపాధ్యాయులు నిర్వహించాల్సిన విధి నిర్వహణ పాటించాల్సిన నియమ నిభంధనలపై సుధీర్ఘ ఉపన్యాసం ఇచ్చారు. ఎస్టీయు నాయకులు బంటనహాల్ నాగరాజు, జిల్లా నాయకులు సురేం ద్ర, నేమకల్ నాగరాజు, మండల అధ్యక్షుడు మౌలేష్, మండల సిపిఎస్ కన్వీనర్ కృష్ణ, రాజేంద్ర, విమల్‌తేజ్, రామాంజనేయులు, రామకృష్ణ, హానుమంతప్ప, మద్దిలేటిబాబు, నాగార్జున ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమానికి భారీగా తరలిరండి



**తుగ్గలి,నవంబరు 11,ప్రభాతవార్త:** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నేడు పత్తికొండ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ఆధ్వర్యంలో జరగనున్న ప్రజా ఉద్యమం కార్యక్రమానికి ప్రజలందరూ విరివిగా తరలిరావాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షుడు జిట్లా నాగేష్ యాదవ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పేద విద్యార్థుల భవిషత్తు కోసం జరుగుతున్న ఈ ఉద్యమాన్ని భుజాలపై వేసుకుని ముందుకు తీసుకెళ్ళాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కనుక ప్రజా ఉద్యమ కార్యక్రమానికి వైసిపి నాయకులు, కర్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పొలం బడితో.. రైతుకు రాబడి..

**కోల్మాన్‌పేట (కోసిగి), నవంబరు 11, ప్రభాతవార్త :**




పంటలలో చీడపీడలను అరికట్టేందుకు రైతులు ఇష్టానుసారంగా రసాయనిక ఎరువులు, క్రిమిసంహార మందులను వినియోగించడంతో సాగు వ్యయం పెరిగిపోయి నాణ్యత లేని ఉత్పత్తులు వస్తాయని మండల వ్యవసాయాధికారి వర ప్రసాద్ తెలిపారు.. మంగళవారం కోసిగి మండల పరిధిలోని కోల్మాన్‌పేట గ్రామ పొలాల్లో పొలం పిలుస్తోంది..పొలం బడితో రైతుకు రాబడి కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నాచురల్ ఫార్మింగ్(ఎపిసిఎన్ఎఫ్) తరుపున బయో రిసోర్సు కేంద్రంను సందర్శించారు.. ఇందుకు సంబందించి గ్రామానికి చెందిన మోతుబరి రైతు రామాంజినేయులు సహజ పద్ధతుల ద్వారా తయారు చేసుకున్న వేపగింజల కషాయం, కోడిగుడ్లతో తయారు చేసే ఎగ్ అబినో యాసిడ్, చేపలతో తయారుచేసే ఫిష్ అమినోయాసిడ్, ద్రవ జీవామృతం, పుల్లటి మజ్జిగ లాంటి కషాయాలు తయారు చేసుకునే విధానంపై రైతులకు వివరించడం జరిగింది..రైతులు ఈ సహజ ఎరువులను తయారు చేసుకునే విధానం, తెగుళ్లు, పురుగులను అరికట్టేందుకు పిచికారి చేసే విధానాన్ని రైతు రామాంజినేయుల ద్వారా రైతులకు వివరించారు..ముఖ్యంగా వెంకటరెడ్డి, ఆంజినేయులు రైతులు ప్రకృతి వ్యవసాయ పద్దతులలో పండించే పంట పొలాలను కూడా సందర్శించి వారి సాగు పద్ధతును రైతులకు చెప్పడం జరిగింది.. వ్యవసాయాధికారి వరప్రసాద్ మాట్లాడుతూ రసాయనిక ఎరువులను తగ్గించి సహజమైన ఎరువులు, ప్రకృతి ఎరువులను తయారు చేసుకుని రైతులు సాగు చేయాలన్నారు.. అంతేకాక నేలను సంరక్షించుకోవడం కూడా ప్రతి రైతు బాధ్యతగా గుర్తించాలన్నారు.. ఇందుకు గానూ ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఈ విషయాన్ని రైతులు గమనించాల్సిన అవసరం ఉందన్నారు.. ఏపిసీఎస్ఎఫ్ సిబ్బంది హనుమంతు, ఆంజినేయులు, వ్యవసాయ సిబ్బంది మధు, రైతులు పాల్గొన్నారు..

## మండలానికి 11 క్వింటాల్ల శనగ విత్తనాలు మంజూరు ఏవో సుచరిత



**పెద్దకడబూరు, నవంబర్ 11, ప్రభాతవార్త :** పెద్దకడబూరు మండలానికి 11 క్వింటాళ్ల శనగ విత్తనాలు మంజూరైనట్లు మండల వ్యవసాయ అధికారిని సుచరిత మంగళవారం విలేకరులకు తెలిపారు ఆయా గ్రామాల్లో ఉన్న రైతులు ఆర్బికే కేంద్రాలకు వెళ్లి అవసరం ఉన్న రైతులు 25 సబ్సిడీతో శనగ విత్తనాలు తీసుకోవచ్చు అన్నారు శనగలు మార్కెట్ విలువ క్వింటం ధర 7,800 లు ఉండగా సబ్సిడీ 1,950 మినహాయించి రైతుకు 5,850 రూపాయలకు ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు

## చౌక దుకాణాలను పరిశీలించిన తహసిల్దారు



**సి.బెళగల్, నవంబర్ 11, ప్రభాతవార్త :** సివిల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బియ్యం దుకాణాలను పరిశీలించిన సి.బెళగల్ తాసిల్దార్ వెంకటలక్ష్మి మండల ఆర్ ఐ మరియు తాసిల్దార్ 4 5 7 ప్రభుత్వ బియ్యం షాపులను కొలతలను తనిఖీ చేశారు. ఆమె బియ్యం డీలర్లతో మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం నుంచి వచ్చిన అన్ని సరుకులను తక్షణమే సప్లై చేయాలని ఆమె కోరారు అక్రమంగా ప్రభుత్వ ము అందించిన సరుకులను అక్రమంగా తరలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు ఆమె వెంట వీఆర్వోలు వీఆర్ఏలు ఉన్నారు.

## చిప్పగిరి గ్రామాన్ని శిల్పగిరిగా మార్చండి

**: గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించండి ట్రైనీ కలెక్టర్లను కోరిన సర్పంచ్**



**చిప్పగిరి, నవంబర్, 11, ప్రభాతవార్త :** శిల్పగిరిగా మార్చండని,మండల కేంద్రమైన చిప్పగిరిలో త్రాగునీటి సమస్యను తీర్చండి అని చిప్పగిరి గ్రామ సర్పంచ్ దాసరి గోవిందరాజులు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన చిప్పగిరి మండల పరిషత్ కార్యాలయ సమావేశం ఎంపీడీవో అల్లా బకాష్, తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్, ఆధ్వర్యంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్లు మాట్లాడుతూ గ్రామాలలో సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ఏ ఏ పనులు చేయవచ్చని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. చిప్పగిరి గ్రామ సర్పంచ్ దాసర గోవిందరాజులు మాట్లాడుతూ గ్రామంలో సమస్య పరిష్కారం కావాలంటే ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటు చేయించాలని కోరారు. అలాగే జూనియర్ కాలేజీకి కాలేజీ గ్రౌండ్, గ్రామంలో డ్రైనేజీలు ఏర్పాటు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు, వెలుగు ఏపిఎం శివయ్య, సీసీలు లక్ష్మన్న, శ్రీనివాసులు, మండల ఆస్పరేషన్ బ్లాక్ కోఆర్డినేటర్ నరసింహ, పరిపాలనాధికారి శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, ఎంఈఓ సావిత్రి, పంచాయతీ కార్యదర్శులు బాలన్న, ప్రమీల, సుధీర్, సురేంద్ర, జయరాం నాయక్, సిసింద్రీ, దేగల హాల్ సర్పంచ్ నీలకంఠ, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు ఎస్.ఐని సత్కరించిన వైకాపా శ్రేణులు



**గూడూరు,నవంబర్ 11, ప్రభాతవార్త :** గూడూరు పోలీస్ స్టేషన్ ఎస్.ఐ గా బాధ్యతలను చేపట్టిన హనుమంతరెడ్డిని మంగళవారం స్థానిక వైకాపా శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసారు. వారు ఎస్.ఐకి శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఎస్.ఐని కలిసిన వారిలో వైకాపా నాయకులు గూడూరు నగర పంచాయతీ వైస్ చైర్మన్ పి.ఎస్ అస్లాం,రెండవ చైర్మన్ లక్ష్మన్న, కౌన్సిలర్లు డ్రైవర్ మద్దిలేటి, నందకిశోర్, టీచర్ కిశోర్,పత్తిరంగడు,మహేశ్వరరెడ్డి, దవుల ముజీబ్, హబీబ్, ప్రభాకర్, పాములు శివ,గిడ్డయ్య, శీనన్న, మద్దిలేటి, సుధాకర్,రంగన్న,గొల్ల లక్ష్మన్న,కోడిగుడ్లు రహీం,మౌలాలి,మాధవరావు పాల్గొన్నారు.

## 14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

**కోడుమూరు,నవంబర్ 11, ప్రభాతవార్త :**

ఈ నెల 14వ తేది నుంచి గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ నిర్వాహకులు అశోక్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలను 14వ తేది నుంచి 20 వరకు వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. 14వ తేదిన జాతీయ 58వ వారోత్సవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టుతున్నామన్నారు. 15న పుస్తక ప్రదర్శన,16న గ్రంథాల ఉత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రముఖుల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. 17,18వ తేదిల్లో విద్యార్థులకు వ్యాసరచనపై పోటీ పరీక్షలను నిర్వహిస్తున్నామని చెప్పారు. అదే విధంగా 20వ తేదిన ముగింపు వేడుకల్లో పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రొత్సాహక బహుమతులను అందజేస్తున్నామన్నారు.

## గురుకుల పాఠశాల దగ్గర బస్సులు ఆపాలి



**ఎమ్మిగనూరు, నవంబర్ 11, ప్రభాత వార్త:** ఎమ్మిగనూరు మండల పారధిలోని బనవాసి గ్రామా సమీపంలో ఉన్న గురుకుల పాఠశాల దగ్గర ఆర్టీసీ బస్సులు ఆపాలని ఎస్ఎంసి మహబూబ్ బాషా తెలిపారు. ఈసందర్భంగా మంగళవారం ఎమ్మిగనూరు బస్ డిపో మేనేజర్ దిలీ నాయుడు ను కలిసిన బనవాసి శీళిది చైర్మన్ ఎస్ మహబూబ్ పాషా డిపో మేనేజర్ తో మాట్లాడుతూ ఎమ్మిగనూరు మండలం బనవాసి గ్రామం దగ్గర ఉన్నటువంటి తిశిళీ స్కూల్ దగ్గర బస్సులు ఆపడం లేదని అక్కడ బస్సులు ఆపాలి అని వినతి పత్రం అందజేశారు. మహబూబ్ బాషా మాట్లాడుతూ ఏపీ ఆర్ ఎస్ బాలికల పాఠశాల, కళశాల ఉన్నందువలన క్యాంపస్ లో దాదాపు 30 మంది మహిళ టీచర్లు ఉన్నారు అని వాళ్ల విధులు ముగించుకొని తిరిగి వెళ్లడానికి రోడ్డు మీదకు వచ్చి బస్సులు ఆపడం లేదని చెయ్యి ఎత్తినా కూడా బస్సు డ్రైవర్లు చూసి చూడకుండా వెళ్లి పోవడం బాధాకరమని డిపో మేనేజర్ గారినీ కలిసి వివరించారు. అందుకు డిపో మేనేజర్ గారు స్పందిస్తూ వెంటనే మీకు అక్కడ బస్ లు ఆగేలాగా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సకాలంలో అమలు చేయాలి

**– డిడిఓ అన్వార్‌బేగం**



**పగిడ్యాల, నవంబరు 11,ప్రభాతవార్త :** ప్రభుత్వ పథకాలను సకాలంలో అమలుచేయాలనీ ఆత్మకూరు డివిజనల్ డెవలఫ్‌మెంటు అధికారి అన్వార్‌బేగం అన్నారు. స్థానిక ఎండిఓ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులుతో ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సౌమిత్యం కార్యక్రమంలో భాగంగా ఇండ్ల సర్వే ఇంటి కొలతలతోపాటు ఇంటి నలుదిక్కుల ఉన్నవారి పేర్లను కూడా నమోదు చేయాలి, గ్రామసభలు ఏర్పాటు చేస్తామనీ అందుకు సంబంధించిన వివరాలు తెలియజేయడం జరుగుతుందనీ, 9(2) ప్రకారం నోటీసులు జరీచేయాలన్నారు. అభ్యంతరాలువుంటే తెలియజేయవచ్చాన్నారు. స్వర్ణపంచాయతీ సంబంధించి ఇంటి పన్నులు చేతికి తీసుకోకుండా ఇంటి పన్ను అన్‌లైన్‌లో చెల్లించి రసీదు పొందవచ్చు. ఇంటి యజమాని ఫోన్‌నెంబరు వేయాలి, స్వర్ణపంచాయతీ పోర్టర్ లో ఆన్‌లైన్ నేటి నుండి ఇంటి పన్ను పోర్టర్ ద్వారా చెల్లించవచ్చన్నారు. మనమిత్ర కార్యక్రమంలో బాగంగా ప్రతి శుక్రవారం సిబ్బంది ఒక్కొక్కరు 50మందికి అవగాహన కల్పించాలన్నారు. ఆన్‌లైన్ గవర్నెన్స్‌ద్వారా పౌరసేవలు ఉపయోగించుకోవాలనీ ఇంటింటికి వెళ్లి చెప్పాలన్నారు. వాట్స్‌ప్ తెలియజేయాలనీ పథకాల అమలు పురోగతి చేయాలనీ డిడిఓ అన్వార్‌బేగం తెలిపారు. ఎంపిడిఓ సుమిత్రమ్మ, సూపరింటెండెంట్ నాగేంద్ర కుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు భాష్యం-2 విద్యార్థుల ఎంపిక

**– ఎంపికైన విద్యార్థులను అభినందించిన జెడ్‌ఈఓ, ప్రిన్సిపాల్**



**ఆదోనిటౌన్, నవంబరు11, ప్రభాతవార్త:** ఆదోని భాష్యం-2 పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు జెడ్‌ఈఓ మాచాని కవిత, ప్రిన్సిపాల్ రవిప్రకాష్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం వారు స్థానిక పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న నిజాముద్దీన్, 9వ తరగతి చదువుతున్న నిస్సి అనే విద్యార్థులు నంద్యాల జిల్లాలో నిర్వహించిన అండర్-14 బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ విజయాలు కేవలం ఆటల్లో భాగంగా మాత్రమే కాదు మన సమాజంలో మహిళల పాత్రను కూడా భాష్యం పాఠశాలలో చదువుతోపాటు క్రీడారంగంలో కూడా సహకరిస్తున్నారన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు ఉపాధ్యాయులు, యాజమాన్యం కృషి చేస్తుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ అంజి, హెచ్‌ఎం మహేశ్వరి, పీటీ మాస్టర్ బలరాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారం చేసిన మండల కమిటీ



**ప్యాపిలి, నవంబర్ 11, ప్రభాతవార్త:** డోన్ పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం ప్యాపిలి మండల టీడీపీ కమిటీ సభ్యులు. బూత్ ల కన్వీనర్లు డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు.ప్యాపిలి మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులుగా మెట్టుపల్లె సుదర్శన్, ప్యాపిలి పట్టణ అధ్యక్షులు కొనపల్లి మధు, ప్రమాణ స్వీకారం చేశారు. వారు మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో టీడీపీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి స్థానిక సంస్థల ఎన్నికలలో టీడీపీ విజయం కోసం పని చేస్తామని ప్రకటించారు. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలను అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీ నారాయణ యాదవ్, నాగేంద్ర, ప్రిన్సిపాల్ మధు, వెంకటేశు, మల్లికార్జున, రాచర్ల శ్రీరాములు, రాచర్ల కృష్ణారెడ్డి పాల్గొన్నారు..

## భూమాత రక్షణ కమిటీ



**ఎమ్మిగనూరు రూరల్, నవంబర్ 11, ప్రభాతవార్త ;** ఏనుగుబాల, దైవందిన్నే గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు భూమాత రక్షణ కమిటీ గురించి ఏఓ శివశంకర్ అవగాహన కల్పించారు. మంగళవారం ఏ.ఓ శివశంకర్ మాట్లాడుతూ పొలం పిలుస్తుంది కార్యక్రమంలోరైతులు విచక్షణా రహితంగా ఎరువులు వాడటం, పురుగుమందులు వాడడంవల్ల భూమిసారవంతం కోల్పోయి దిగు బడులు తగ్గుతాయి. కాబట్టి రైతు సోదరులు ఎరువులు, రసాయన మందులు వాడకాన్ని తగ్గించి వాతావరణం కాలుష్యం కాకుండా విలేజ్ కమిటీలు ఏర్పాటుచేసి ప్రతి గ్రామంలో భూమాత రక్షణ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుంది.రైతులందరికీ న్యాచురల్ ఫార్మింగ్ మీద అవగాహన కల్పించాలని తెలిపారు.ఏఈవోలు నరసింహ,వినోద్,రసూల్ గ్రామ సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు.

## పశుపోషణలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి



**కొత్తపల్లె, నవంబరు 11, ప్రభాతవార్త:** పశుపోషణలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని పశువైద్యాధికారి డాక్టర ఆశోక్‌కుమార్ తెలిపారు. ఆయన మంగళవారం మండల పరిదిలోని ఎదురుపాడు రైతుసేవా కేంద్రం నందు రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స కేంద్రం ఏర్పాటుచేశారు. ఈశిబిరానికి ముఖ్యఅతిధులుగా గ్రామసర్పంచ్ షేక్ నాజియా, మండల టిడిపి మాజీ కనీ ్వనర్ చాంద్రశేఖర్‌రెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం పశువైద్యాధికారి డా.ఆశోక్‌కుమార్ మాట్లాడుతూ ఈ ఉచిత వైద్యశిబిరంలో దాదాపు 50 సాధారణ చికిత్సలు, 30 గర్భకోశ సంబంధిత కేసులు, 50 పశువులకు గోమారి నివారణ పిచికారి మరియు 30 అవులు, గేదెలకు నట్టల నివారణ మందులు, 50 సన్నజీవాలకు నట్టల నివారణకు మందులు 30 కోళ్ళకు కొక్కెర తెగులు నివారణకు మందులు వేశామన్నారు. పాడి రైతులు పశుపోషణలో జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్న గడ్డిరకం జాతి విత్తనాలపై అవగాహనకల్పించారు. ఈఉచిత ఆరోగ్యశిబిరాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయనఅన్నారు. ఈకార్యక్రమంలో పశువైద్యులు డా.అరుణ, సహాయకులు మురళీకృష్ణ, ఎదురుపాడు గ్రామ పశువైద్య సహాయకులు చిమ్మె బాలు, పశువైద్యసిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**బనగానపల్లె, నవంబరు 11, ప్రభాతవార్త:** మండలంలోని ఇల్లూరు కొత్తపేట సబ్‌స్టేషన్ పరిధిలో గల రైతులకు, విద్యుత్ వినియోగదారులకు బుధవారం ఇల్లూరు, కొత్తపేట సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని డిఈఈ మద్దిలేట తెలిపారు. రైతులకు 9 గంటల ఉచితవిద్యుత్ ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు మధ్యాహ్నం 12 గంటల నుండి 6 గంటల వరకు త్రీఫేస్ సప్లయి ఉంటుందన్నారు.

# మంత్రాలయంలో ఘనంగా ఎంఎస్ఎంఈ పరిశ్రమలకు శంకుస్థాన

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆదోని, ఎమ్మిగనూరు ఎమ్మెల్యేలు**
**- రాష్ట్ర అభివృద్ధికి... ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది**



**మంత్రాలయం, నవంబరు11, ప్రభాతవార్త;** పరిశ్రమల పెట్టుబడిలో భాగంగా రూ.వంద కోట్లతో మంత్రాలయంలో హోటల్‌కు వర్చువల్‌గా సీఎం చంద్రబాబునాయుడు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆదోని, ఎమ్మిగనూరు ఎమ్మెల్యేలు పార్థసారథి, బి.వి.జయనాగేశ్వరరెడ్డి, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలకు టీడీపీ ఇన్‌చార్జి గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రా ష్ట్రంలో పెట్టుబడుల పరిశ్రమల వేట మొదలయ్యిందన్నారు. ఇందులో భాగంగా మన మంత్రాలయంలో రూ.100 కోట్లతో హోటల్‌కు శంకుస్థాపన, పెద్దకడబూరు మంలం హనుమాపురం దగ్గర ప్రభుత్వ భూమిలో పార్కుకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి కూటమి అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. వెనకబడిన ప్రాంతాన్ని దృష్టిలో పెట్టుకుని మంత్రాలయం అభివృద్ధికి పాటుపడుతున్న సీఎం చంద్రబాబు నాయుడికి ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వ పాలకుల వల్ల పరిశ్రమలు మూసివేశారని, పారిశ్రామికవేత్తలు రాష్ట్రం వదిలి వెళ్లిపోయారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం లక్ష్యం పెట్టుబడి, ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించడం ధ్యేయంగా ముందుకెళ్తుందన్నారు. ప్రధాని మోదీ సహకారంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌ల సహకారంతో రాష్ట్రాన్ని అన్నివిధాలా అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్‌చార్జి లక్ష్మణ్, కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, సీనియర్ మండల అధ్యక్షులు రామిరెడ్డి, గోపాల్‌రెడ్డి, ఎమ్మిగనూరు మార్కెట్‌యార్డు చైర్మన్ టీబీపీ చైర్మన్ టిప్పుసుల్తాన్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటపతిరాజు, బోయ మారెప్ప, అయ్యన్న, యువ నాయకులు రామకృష్ణరెడ్డి, సతీష్‌నాయుడు, కౌతాళం మండల పార్టీ అధ్యక్షులు సురేష్‌నాయుడు, బసలదొడ్డి మల్లికార్జున, సౌద్రి బసవరాజు, మాలపల్లి లక్ష్మయ్య, లక్ష్మన్న, జ్ఞానేష్, గోపాల్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 5 కోట్లతో ఎమ్మెస్ ఎం ఇ పార్కుకు వర్చువల్ గా శంకుస్థాపన ..!

**: ప్రతి ఇంట్లో ఒకరు పారిశ్రామికవేతగా ఎదగాలి**
**: సీఎం పరిశ్రమలతో యువతకు ఉపాధి అవకాశాలు**



**పెద్దకడబూరు నవంబర్ 11 ప్రభాతవార్త :** మండల పరిధిలో హెచ్ మురవాణి గ్రామ రెవెన్యూ పరిధిలో హనుమపురం సమీపంలో నలంద డిగ్రీ కాలేజ్ దగ్గర ఐదు కోట్ల నిధులతో నిర్మించే ఎమ్మెస్ ఎంఇ పార్కు కు సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం వర్చువల్ గా శంకుస్థాపన చేశారు మండల తాసిల్దార్ గీత ప్రియదర్శిని ఆధ్వర్యంలో ప్రత్యేక సభ ఏర్పాటు చేసి సీఎం ఆన్లైన్ లో నిర్వహించిన కార్యక్రమానికి అధికారులు టిడిపి నేతలు డ్వాక్రా మహిళలు హాజరయ్యారు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రతి జిల్లాలో నాలుగైదు చోట్ల ఎమ్మెస్ ఎం ఇ పార్కులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి ఇంట్లో ఒకరు పారిశ్రామికవేత్తగా ఎదగాలని చంద్రబాబు నాయుడు ఆన్లైన్ ద్వారా తెలిపారు ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి మాజీ ఎంపీపీ శశిరేఖ టిడిపి ఇన్చార్జి సోదరుడు రామకృష్ణారెడ్డి డి ఆర్ డి ఈ పిడి రమణారెడ్డి ఏఎస్ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పెద్దకడబూరు మండలంలో ఏర్పాటు చేసే ఎమ్మెస్ ఎం ఇ పార్కును రాష్ట్ర ప్రభుత్వము ఐదు కోట్ల నిధులతో 36 ఎకరాల్లో నిర్మించడం జరుగుతుందని ఈ పార్కు ద్వారా మండలంలో ఆయా గ్రామాల్లో ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు ఈ పార్కు మన మండలానికి రావడం అదృష్టం అన్నారు పరిశ్రమల ద్వారా డ్వాక్రా మహిళలు ఆర్థికంగా ఎదిగేందు ఉపయోగపడతాయన్నారు ఎంతో మంది డ్వాక్రా మహిళలకు ఉపాధి



దొరుకుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభావతి ఆర్ ఐ జెర్మియా వెలుగు ఏసీ నవీన్ ఏపిఎం శ్రీనివాసులు ఏపీవో చంద్రశేఖర్ వీఆర్వో విక్రమ్ రెడ్డి వెంకట్ రెడ్డి నరసప్ప ఈసీ ఖాదర్బాషా మండల టిడిపి అధ్యక్షులు బసలదొడ్డి మల్లికార్జున కురువ మల్లికార్జున మీసేవ ఆంజనేయులు కందనాతి నరసప్ప నరసింహారెడ్డి మురళీకృష్ణ నాయుడు వీరేష్ గౌడ్ కంపాడు మునెప్ప జాలవాడి ముక్కన్న హెచ్ మురమణి సత్యన్న ఎంజి నరసన్న లక్ష్మన్న మధు వివిధ గ్రామాల టిడిపి ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీశైలంలో 4 స్టార్ హోటల్‌కు భూమి పూజ



**శ్రీశైలం ప్రాజెక్ట్ నవంబర్ 11, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా శ్రీశైలంలో శ్రీ వెంకటేశ్వర గ్రూప్స్ వారు నిర్మించనున్న ఫోర్ స్టార్ హోటల్ భవనానికి మంగళవారం నాడు ప్రకాశం జిల్లా కనిగిరిలోని పెదఈర్లపాడు నుండి వర్చువల్‌గా పూజ కార్యక్రమంలో ఏపీ రా ష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. శ్రీశైలంలో నిర్మించనున్న భూమి పూజ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాతో కలిసి రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు మరియు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. శ్రీశైలం దేవస్థానానికి విచ్చేసే భక్తులకు ఆధునిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో ఈ 4 స్టార్ హోటల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ పి. రమేష్ నాయుడు, ఈవో శ్రీనివాసులు, శ్రీ వెంకటేశ్వర గ్రూప్స్ వ్యవస్థాపకులు రామస్వామి వెంకటరమణ, ఆర్డీవో నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న ప్రముఖులు



**శ్రీశైలం ప్రాజెక్టు నవంబర్11, ప్రభాతవార్త** శ్రీశైలం మహా పుణ్యక్షేత్రమును మంగళవారం నాడు ఏపీ రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మరియు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ. జనార్దన్ రెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి శ్రీశైలం మల్లన్న దర్శనార్థమై ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయ రాజగోపురం వద్ద ధర్మకర్తల మండలి చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, శ్రీశైలం దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు, అర్చక స్వాములు సాదర స్వాగతం పలికారు. అనంతరం ప్రముఖులు శ్రీ స్వామి అమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనములు వల్లించగా, అర్చక స్వాములు తీర్థ ప్రసాదములను అందజేశారు. తదుపరి శ్రీ స్వామి అమ్మవార్ల శేష వస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదములు, శ్రీ స్వామి అమ్మవార్ల చిత్రపటంను బహూకరించారు.

# నష్టపోయిన రైతులను పరామర్శించిన.. మాజీ యంయల్ఏ శిల్పారవి

**నంద్యాల, నవంబరు 11, ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల నియోజక వర్గంలోని గోస్పాడు మండలంలోని సాంబవరము గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి వరి పంట నష్టకోవడముతో వారిన మంగలవారము నంద్యాల మాజీ యంయల్ఏ శిల్పారవిచంద్రకిశోరురెడ్డి పరామర్శించారు. అక్కడ అయిన పంటను పరిశీలించిన పిదప అక్కడినుండే అదికారులతో మాట్లాడటము జరిగింది. ఈయన వెంట వైసిపి రాష్ట్ర కార్యాదర్శి రాజశేఖరెడ్డి జిల్లా వైసిపి మేదావుల విబాగం అద్యక్షులు రసూల్‌అజాద్ గ్రామ వైసిపి నాయకులు శంఖరరెడ్డి శ్రీను రైతులు ఉన్నారు. ఈసందర్బముగా శిల్పారవి మాట్లాడుతూ మంత్రి ఉండి కూడా నియోకవర్గంలో రైతులు అకాలవర్షాలతో పంటలు తీవ్రంగా నష్మటపోతే వారికి ప్రభుత్వం తరుపున ఎటువంటి న్యాయం చేయక పోవడము పై రైతులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. పంటలు నష్టమపోయిన ప్రతి రైతును అదుకోవాలని కోరారు. అనంతరము కౌలు రైతులు మాట్లాడుతూ దాదాపు 50 ఎకరాల పొలం కౌలుకు తీసుకెని ఎంతో కష్టపడి పంటలు వేసుకుంటే అకాల వర్షాల వల్ల పంట అంతా నష్టపోవడం జరిగిందని ఇంతవరకు అదికారులు ఎటువంటి న్యాయం చేయలేదని వాపోయారు. ప్రభుత్వం మాకు న్యాయం చేయక పోతే అత్మహత్యలే శరణ్యమని అవేదన వ్యక్తం చేశారు.



# పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం

**- ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**- యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి : ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి**



**దేవనకొండ, నవంబరు11, ప్రభాతవార ;** పరిశ్రమల స్థాపనతో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి మండలాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. మంగళవారం మండలంలోని ఈదులదేవరబండ గ్రామంలో ఎంఎస్ఎంఈ పార్కుకు రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మతో కలిసి ఆమె శంకుస్థాపన, శిలా పలకాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టిన పరిశ్రమలతో ఉపాధి కల్పన వర్చువల్ కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.17 కోట్లతో నిర్మించనున్న ఎంఎస్ఎంఈ పార్కులో ఉపాధి కల్పన భవనాలు నిర్మించి నిరుద్యోగ యువతతో పరిశ్రమలు ఏర్పాటు చేసి దాని ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయా లేదా అనే అపోహాలు ఎవరూ పెట్టుకోవద్దన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే లక్ష్యంతో రాష్ట్రాన్ని పాలిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, పత్తికొండ ఆర్డీఓ భరత్‌నాయక్, మండల తహసీల్దార్ సుదర్శనం, ఎంపీడీఓ జ్యోతి, వెలుగు ఏపీఎం లక్ష్మమ్మ, వీఆర్వో సూర్యుడు, టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌భాస్కర్‌గౌడ్, ఆలూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ రంగడు, టీడీపీ నాయకులు ఉచ్చీరప్ప, మల్లికార్జున, సుభాన్, రామారావునాయుడు, మల్లయ్య, రాజశేఖర్గౌడ్, బడిగింజల రంగన్న, ఆకుల వీరేష్, మాలిక్, రాజాసాహెబ్, మునిరంగడు, వెలమకూరు, చెల్లెలచెలిమల, బేతపల్లి సర్పంచులు భాస్కర్, చిన్నరామప్ప, మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

# కార్యకర్తలను విస్మరించని ఏకైక పార్టీ తెలుగుదేశం - ఎమ్మేల్యే

**నందికొట్కూరు, నవంబరు 11, ప్రభాతవార్త:** ఎన్నటికి కార్యకర్తలను విస్మరించని ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని ప్రతి ఒక కార్యకర్తకు పదవులు వస్తాయని నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. మంగళవారం స్తానిక మార్కెట్‌యార్డు నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆఆదేశాల మేరకు నియోజకవర్గ బూత్, గ్రామ, మండల, యూఇనట్, క్లస్టర్ కమిటీలకు సంభంధించి పదవులు పొందిన వారితో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మేల్యే గిత్తా జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి పాల్గొని వారిచే ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మేల్యే మాట్లాడుతు ఐఆర్ఎస్, ఇంటల్‌జెన్సి రిపోర్టుల ప్రకారం పార్టీకి ఎన్నంటి ఉన్న కార్యకర్తలకు పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. నాయకులు అందరు భాధ్యతతో పని చేసి త్వరలో రాన్ను స్థానిక సంస్థల వస్తున్నాయని, కూటమి ప్రభుత్వం 18నెలలుగా చేస్తున్న అభివృద్దిని ప్రజలలోకి తీసుకెళ్ళాల్సిన అవసం ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడ అమలు చేస్తుంన్నారని



ప్రజలకు వివరించాలన్నారు. నిరుద్యోగులకు మెగా డియస్సీ తో 16 వేలు పైగా ఉపాధ్యాలు పోష్టులు భర్తీ చేశామని, త్వరలోనే మరో డియస్సీ నోటిఫికేషన్ వస్తుందని, గత ప్రభుత్వం వాలెంటరీ వ్యవస్థత అంటు అభివృద్దిని నాశనం చేశారన్నారు. మొక్కజొన్న పంటను మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని, నేడు జిల్లాకు వచ్చిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చన్నాయుడు మొక్కజొన్న పంటను కొనుగోలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోమని స్పష్టమైన హామీ ఇచ్చారని రెండు మూడు రోజులలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభమవుతాయని ఎమ్మేల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకుడు దేవెళ్ళ మురళీ, మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, పార్టీ మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు ముర్తుజావలి, హారిసర్వోత్తమరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నంద్యాల మున్సుపల్ కార్యాలయంలో మాజీ జవాన్ ఆత్మహత్య యత్నం

**: ఆక్రమణలు తొలగించాలని కోరినా.. పట్టించుకోని మున్సుపాల్టి**

**నంద్యాల, నవంబరు 11, ప్రభాతవార్తప్రతినిధి** నంద్యాల మున్సుపాల్టి సంచనాలకు మారుపేరు ఏది జరిగిన సంచలనమే ఎంత మంది సమస్యలు చెప్పిన గ్రీవెన్సులో పిర్యాదు చేసిన పట్టించుకోరు. చివరక వారి చర్యలకు పలితంగా గతంలో ఒక జవాన్ మృతి చెందవు అది మరుక మునుపే మంగళవారము మరో మాజీ జవాన్ కార్యాలయ అవరణంలోనే అత్మహత్యయత్నము చేయగా అతనిని అసుపత్రికి తరలించగా అక్కడ జవాన్ అరోగ్యము నిలకడగా ఉన్నట్లు సమాచారము దేశ రక్షణ కోసం ప్రాణాలనే సైతము లెక్క చేయకుండా ప్రజలను కాపాడుతన్న అర్మి ఉద్యోగుల ప్రాణాలను మున్సుపల్ కార్యాలయంలో కొందరు అదికారుల దన దాహం నిర్లక్ష్యం వల్ల కార్గిల్ యుద్దవీరుదు కార్యాలయం ఎదుటనే గుండెపోటుతో మృతి చెందాడు. తాజాగా టౌన్ ప్లానింగ్‌అదికారుల నిర్లక్ష్యానికి మాజీ జవాన్ ఎలకల మందు తాగి మున్సుపల్ కార్యాలయం వద్దనే అందరూ చూస్తుండగా అత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీనితో అతనిని అక్కడే ఉన్న కొందరు అడ్డుకుని ప్రాణాలను కాపాడారు. మున్సుపల్ అదికారుల దనదాహానికి నిర్లక్షానిఇక ఇంకా ఎంత మంది మృత్యువాతన పడాలో మరి మున్సుపల్ కార్యాలయంలో ప్రతి ఫైలుకు డబ్బులు ఇస్తే కానీ పని చేయడము లేదని అరోపనులు ఉన్నాయి. ఇటీవల ఒక పోలీసు అదికారి ఎల్‌అర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న రెండు నెలలు కావస్తున్న అదికారులు బారీ మొత్తం నగదుఅడిగినట్లు అత్యంత విశ్వసీయం సమాచారము. నేటికి అదికారిపైలు ముందుకు సాగలేదు. పైసలు ఇస్తే పిన చేస్తానని ఓ అదికారి అన్నట్లు సమాచారము. నంద్యాలమున్సుపాల్టిలో పని జరగాలంటే పైసలివాల్సిందే అత్మహత్య అయిన చేసుకోవాలి అనే రీతిలో సాగు తోంది. అలాంటిదే ఈ మాజీ జవాన్ కు జరిగినట్లు అంటున్నారు. వివరాలోకి వెల్లితే జవాన్ మాట్లాడుతూ జగజ్జనని నగరులో



అక్రమాలపై మున్సుపల్ అదికారులకు ఎన్ని సార్లుపిర్యాదు చేశానని పట్టించుకోక పోవడము కలెక్టరు కార్యాలయంలో ప్రతి సోమవారము జరిగే గ్రీవెన్సులో పిర్యాదు చేశానని అయిన పట్టించుకోక పోవడము తనకు ఈ దుస్ చర్యకు పాల్పడాల్సిన స్థితి దాపురించిందన్నారు.. అక్రమాలు తొలగింపునకు పోలీసు భద్రత కోరడము ఏమిటని అన్నారు. న్యాయం కోసం అదికారుల చుట్టు తిరుగుతున్న పట్టించుకోలేదు.

# దేవస్థాన సిబ్బందికి నిర్మించిన గృహాలను పరిశీలించిన కలెక్టర్

**శ్రీశైలం ప్రాజెక్టు నవంబర్11, ప్రభాతవార్త :** శ్రీశైలం మండలం సున్నిపెం ట ప్రాంతంలో శ్రీశైలం దేవస్థాన సిబ్బందికి నిర్మించిన నివాస గృహాలను నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గృహాల భవన నిర్మాణ నాణ్యత, సౌకర్యాల అందుబాటు, భద్రతా ప్రమాణాలు, పరిసరాల శుభ్రత వంటి అంశాలను సమీక్షించారు. నిరంతరం భక్తులకు సేవలందించే దేవస్థాన సిబ్బందికి తగిన వసతి, సౌకర్యాలు కల్పించడం ప్రాధాన్యత అంశం అన్నారు. గృహాల నిర్మాణం, నాణ్యంగా, సమయానికి పూర్తి కావడంతోపాటు విద్యుత్, నీటి సరఫరా, పారిశుధ్య సదుపాయాలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శ్రీశైలం వంటి ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతంలో పనిచేసే సిబ్బందికి మెరుగైన వసతులు కల్పించడం ద్వారా వారు మరింత



నిబద్ధతతో సేవలు అందించగలుగుతారన్నారు. నిర్మాణ ప్రగతి, వినియోగంలో ఉన్న భవనాల స్థితి, పునరుద్ధరణ అవసరాలపై ఇంజనీరింగ్ విభాగ అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# గుడికి 50 వేలు విరాళం అందించిన ఎమ్మెల్యే పార్థసారథి



**ఆదోని నవంబర్ 11 ప్రభాతవార్త :** ఆదోని మండలం గనేకల్ గ్రామములో ఈరోజు ప్రతిష్టించిన బంగారమ్మ గుడిని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామపెద్దలతో మాట్లాడుతూ మీరందరూ కలిసి ఐకమత్యంతో ఉండి ఇంతమంచి దేవస్థానము నిర్మించినందుకు మిమ్మల్ని అందరినీ అభినందిస్తున్నాను అని ఎమ్మెల్యే పార్థసారథి గ్రామ ప్రజలను అభినందనలు తెలిపారు. అనంతరం దేవస్థాన నిర్వహన ఖర్చుల కోసం తనవంతుగా 50 వేల రూపాయలు విరాళం గ్రామ పెద్దలకు అందించారు. ఈ కార్యక్రమములో నియోజకవర్గ కో కన్వీనర్ నాగరాజు గౌడ్, మధుసూదన శర్మ గనేకల్ బిజెపి నాయకులు పెద్ద కొండయ్య, చిన్న కొండయ్య, మొదలైన వారు పాల్గొన్నారు.

# ప్రపంచ న్యూమోనియా దినోత్సవం

**: పిల్లల ఊపిరితిత్తుల ఆరోగ్యం మన చేతుల్లోనే**
**- డా. కె. సింధూరా, మెడికవర్ హాస్పిటల్స్,**

**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 12 ప్రభాతవార్త**



ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 12న ప్రపంచ న్యూమోనియా దినోత్సవంను జరుపుకుంటారు. న్యూమోనియా వ్యాధి తీవ్రత, నివారణ, ముందస్తు చికిత్స అవసరంపై ప్రజల్లో, ముఖ్యంగా తల్లిదండ్రుల్లో అవగాహన పెంచడం ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యం. న్యూమోనియా అనేది ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ వల్ల కలిగే శ్వాసకోశ వ్యాధి. ఇది చిన్నారుల్లో సాధారణమైనదే అయినా సమయానికి గుర్తించి చికిత్స చేయకపోతే ప్రాణాపాయం కలిగించే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. మెడికవర్ హాస్పిటల్స్, కర్నూల్ కన్సల్టెంట్ పీడియాట్రిషన్ నియోనాటాలజిస్ట్ డా. కె. సింధూరా రెడ్డి మాట్లాడుతూ.. పిల్లల్లో న్యూమోనియా కేసులు పెరుగుతున్నాయి. రోగనిరోధక శక్తి తక్కువగా ఉండటంతో చిన్నారులు ఈ వ్యాధికి గురవుతున్నారు. సమయానికి వ్యాక్సిన్ వేయించడం, పోషకాహారం ఇవ్వడం, శుభ్రమైన వాతావరణంలో ఉంచడం ద్వారా న్యూమోనియాను నివారించవచ్చు" అని సూచించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్వో) ప్రకారం, న్యూమోనియా ఐదేళ్లలోపు పిల్లల మరణాలకు ప్రధాన కారణాల్లో ఒకటి. పిల్లల ఆరోగ్య సంరక్షణలో ఆధునిక సదుపాయాలతో మెడికవర్ హాస్పిటల్స్, కర్నూల్ నిరంతర సేవలు అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు.

# సచివాలయ సిబ్బందికి.. మెమోలు జారీ

**తుగ్గలి, నవంబరు 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామ సచివాలయాన్ని ఎంపిడివో విశ్వమోహన్, ఇప్యూటి ఎంపిడివో శ్రీహరి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో పంచాయితీ సెక్రటరీ కార్తీక్ మినహా మిగిలిన సిబ్బంది విధులకు సరిగా హాజరు కాకపోవడంతో డిజిటల్ అసిస్టెంట్ వీఆర్వో, వెల్ఫేర్ అసిస్టెంట్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌లకు మెమోలు జారీ చేయడం జరిగిందని ఎంపిడివో తెలిపారు. ఈ సంధర్భంగా ఎంపిడివో మాట్లాడుతు సచివాలయ సిబ్బంది ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా విధులకు సమయపాలన పాటించకుండా గైర్హాజరై నందున వారికి మెమోలు జారీ చేశామని తెలిపారు. మూడు రోజుల్లో లిఖిత పూర్వకంగా తమ సంజాయిషీని స్తానిక ఎంపిడివో కార్యాలయంలో అందజేయాలని లేని పక్షంలో క్రమశిక్షణా చర్యల కోసం జిల్లా ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఆయన తెలిపారు. ససచివాలయ సిబ్బంది తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహేస్తే ఏమాత్రం ఉపేక్షించబోమని, చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# మోలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు స్ఫూర్తిదాయకం

**: జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్**

**నంద్యాల, నవంబరు 11, ప్రభాతవార్తప్రతినిధి**



భారత దేశ అభివృద్ధికి పునాది వేసిన మహనీయుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి విద్యామంత్రి భారతరత్న మోలానా అబుల్ కలాం ఆజాద్ సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ అన్నారు. ఆయన జయంతి సందర్భంగా మంగళవారం నంద్యాల పట్టణంలోని మునిసిపల్ ఇండోర్ స్టేడియంలో మైనారిటీశాఖ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ మాట్లాడుతూ మోలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య పోరాటంలో తమ ఆలోచనా దృఢత, విద్యా అభివృద్ధిపై నున్న దృష్టితో దేశానికి అజరామరమైన సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ముస్లిం మైనారిటీ డైరెక్టర్ ఖలీల్, మైనారిటీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషన్న, ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొని ప్రసంగించారు.